తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక 339 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి సోమవారం 26-5-2025 పేజీలు : 12 వెల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur







# ఆపరేషన్ సిందూర్..
# మేడిన్ ఇండియా విజయం

## ఉగ్ర పోరులో కీలక మలుపు.. ఇది కేవలం సైనిక చర్య కాదు భారత్ పరివర్తనకు నిదర్శనం: ప్రధాని

**న్యూఢిల్లీ, మే 25:** 'ఆపరేషన్ సిందూర్' టెర్రరిజంపై పోరులో కీలక మలుపుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'మేడిన్ ఇండియా' ఆయుధాలు, వ్యవస్థలు దీని విజయంలో కీలక భూమిక నిర్వహించాయన్నారు. 'ఇవాళ దేశం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఏకమైంది. భారత్ అసలు బలం ఇదే. ఈ సందర్భంగా దేశవాసులందరినీ ఒకటి కోరుతున్నాను. అవకాశం ఉన్న చోట.. మన జీవనావసరాలకు దేశీయంగా ఉత్పత్తి అయ్యే వస్తువులను మాత్రమే వాడదామని అందరం ప్రతిజ్ఞ చేద్దాం' అని పిలుపిచ్చారు. ప్రతి నెలా చివరి ఆదివారం ఆకాశవాణిలో ప్రధాని 'మన్ కీ బాత్' ప్రసంగం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఆదివారం 122వ సంచికలో పాకిస్థాన్, దాని ప్రేరిత ఉగ్రవాదులపై 'ఆపరేషన్ సిందూర్' గురించి వివరించారు. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉపముఖ్యమంత్రులు, నేతలు ఢిల్లీలో మూకుమ్మడిగా ఈ కార్యక్రమం విన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి 'మన్ కీ బాత్'లో మోదీ మాట్లాడారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీరు (పీవోకే)ల్లో భారత సైన్యం నాశనం చేసిన ఉగ్రవాద స్థావరాల ఫొటోలను ఈ సందర్భంగా ఆయన విడుదల చేశారు. ప్రధానంగా పీవోకేలో ధ్వంసమైన గుల్పూర్, అబ్బాస్, బర్నాలా క్యాంపుల గురించి ప్రస్తావించారు. జమ్మూకశ్మీరులోని రాజౌరీ, పూంచ్‌లలో కార్యకలాపాలు నిర్వహించే లష్కరే తయ్యిబా టెర్రరిస్టులకు గుల్పూర్ శిబిరం ప్రధాన స్థావరం. అబ్బాస్... లష్కరే ఆత్మాహుతి బాంబర్ల శిక్షణకు సంబంధించిన కీలక కేంద్రం. ఆయుధ శిక్షణ, ఐఈడీల తయారీని బర్నాలాలో నేర్పుతారు. ఉగ్రవాద స్థావరాలపై భారత బలగాలు కచ్చితత్వంతో దాడియడం అసాధారణమని మోదీ అన్నారు. 'మన ఇంజనీర్లు, సాంకేతిక సిబ్బంది, ఆపరేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరి శ్రమకూ ఈ విజయం చిహ్నం. ఆపరేషన్‌సిందూర్ యావజ్జాతిలో దేశభక్తి భావన చొప్పించింది' అని చెప్పారు. 'ఆపరేషన్ విజయవంతానికి.. ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తితో దేశీయంగా పెరిగిన రక్షణ సామర్థ్యం ప్రధాన కారణం. దేశీయంగా రూపుదిద్దుకున్న ఆయుధాలు, టెక్నాలజీ శక్తికి మన సైనికుల శౌర్యం తోడయింది. ఆపరేషన్ సిందూర్.. స్థానికత కోసం గళమెత్తేందుకు (వోకల్ ఫర్ లోకల్) సరికొత్త ఉత్తేజాన్ని ఇచ్చింది. ఇది దేశభక్తిని ఇనుమడింపజేయడమే గాక.. స్వావలంబన స్ఫూర్తిని కూడా బలోపేతం చేసింది. మనందరం ఒక్క అడుగు ముందుకేస్తే భారత పురోగతికి పెద్దఎత్తున తోడ్పడుతుంది' అని మోదీ ఉద్ఘాటించారు. 'వోకల్ ఫర్ లోకల్' ఉద్యమంలో భాగంగా చాలా మంది భారతీయులు.. తమ సెలవు దినాలను దేశీయంగానే గడపాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. పలువురు యువత భారత్‌లోనే పెళ్లి చేసుకుంటామని అంటున్నారన్నారు. టర్కీ నగరం ఇస్తాంబుల్ నగరం అంతర్జాతీయంగా పెళ్లిళ్లకు పెట్టింది పేరు. అయితే, ఆ దేశం ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు మద్దతివ్వడంతో టర్కీని బాయ్‌కాట్ చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది ఈ నేపథ్యంలో మోదీ విదేశాల్లో పెళ్లిళ్ల అంశాన్ని ప్రస్తావించడం విశేషం.



# ఉగ్రదాడులకు ప్రతి దాడి తప్పదు

### రాహుల్ ఎవరి వైపు మాట్లాడుతున్నారు?: కిషన్‌రెడ్డి



**బేగంపేట/హైదరాబాద్/న్యూఢిల్లీ, మే 25:** ఉగ్రదాడుల్లో ప్రజలు చనిపోతే నివాళులర్పించే విధానానికి ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం స్వస్తి పలికిందని.. దాడి చేస్తే ప్రతి దాడి తప్పదని.. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఒకరిని చంపితే వంద మందిని చంపుతామని చూపించామని తెలిపారు. ప్రధాని మోదీ మన్ కీ బాత్ 122వ ఎపిసోడ్‌ను ఆదివారం సనత్‌నగర్ నియోజకవర్గంలో ప్రజలు, బీజేపీ నాయకులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. 46 ఏళ్లుగా పాక్ ఉగ్రవాదాన్ని భారత్‌పై ఎగదోస్తూ అనేక మంది ప్రాణాలను బలితీసుకుంటోందని అన్నారు. ఈ దాడులు జరిగినప్పుడు నివాళులర్పించి సరిపెట్టుకునే వాళ్లమని.. కానీ 2014లో మోదీ ప్రభుత్వం వచ్చాక సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని పెంచి పోషించే దేశాన్ని కూడా మట్టి కరిపిస్తామనే గట్టి సందేశాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటనలను చూస్తే.. ఆయన మన సాయుధ దళాల స్థైర్యాన్ని బలహీనపరచడానికి, స్వదేశీకరణ ప్రయత్నాలకు అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని అర్థమవుతోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఇతర దేశాల డ్రోన్లను ప్రశంసించడం నుంచి రాఫెల్ కొనుగోలును ఒక కుంభకోణంగా మాట్లాడటం వరకు.. అగ్నివీర్‌ను విమర్శించడం నుంచి మేక్ ఇన్ ఇండియా ప్రయత్నాలను దెబ్బతీయడం వరకు రాహుల్ ఎప్పుడూ భారత్ తరఫున మాట్లాడలేదని స్పష్టం చేశారు. మరి ఆయన ఎవరి తరఫున మాట్లాడుతున్నారని కిషన్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. బీఆర్ఎసలో కేటీఆర్ ఆధిపత్యాన్ని అడ్డుకునేందుకు కవిత లేఖాస్త్రాన్ని సంధించిందని ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. కేసీఆర్ ప్రతిపాదిస్తున్న కేటీఆర్‌ను కవిత సవాలు చేస్తూ, కేటీఆర్ నాయకత్వాన్ని అంగీకరించనని చెప్పకనే చెబుతున్నారని అన్నారు.

# రూ.555 కోట్లతో గిరిజన ఆవాసాలకు రోడ్లు

### ఎన్డీయే సీఎంలు, ఉపముఖ్యమంత్రుల సదస్సులో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**న్యూఢిల్లీ, మే 25:** ఆపరేషన్ సిందూర్ ద్వారా భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రధాని మోదీ ప్రపంచానికి చాటిచెప్పారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొనియాడారు. ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, డిప్యూటీ సీఎంల సదస్సులో ఆయన ప్రసంగించారు. 'కేంద్రం నిధులు సమకూరుస్తున్న పీఎం జన్‌మన్ కార్యక్రమం ద్వారా ఏపీలో రూ.555.61 కోట్ల నిధులతో ఏడు జిల్లాల్లోని 239 పీవీటీజీ ఆవాసాలకు 612.72 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తున్నాం. దీనివల్ల సుమారు 50వేల మందికి రోడ్డు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఒక్కరికీ, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి ఫలాలు అందాలనే ఉద్దేశంతో ప్రధాని చర్యలు తీసుకుంటున్నారు. ఆ స్ఫూర్తితోనే ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు ముందుకు వెళ్తున్నాయి. ఏపీలో ఎస్సీ వర్గీకరణకు చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ 3నెలల పాటు రాష్ట్రంలో పర్యటించి రూపొందించిన నివేదిక ప్రకారం వర్గీకరణ చేపట్టాం. కుల గణన చేపట్టడం ద్వారా దేశంలో ఉన్న కులాల పరిస్థితులు, వారి జీవనం, వృత్తులు, స్థితిగతులు తెలుస్తాయి. వారి జీవనోపాధుల మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో, ఏ పథకాలు అమలు చేయాలో ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది' అని పవన్ పేర్కొన్నారు.



# ఉగ్రవాదం మానవాళికి పెద్ద శత్రువు

### ప్రపంచమంతా ఏకమై అంతం చేయాలి: వెంకయ్య
### లండన్‌లో తెలుగు వారి ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగం



**హైదరాబాద్, మే 25:** ఉగ్రవాదం మానవాళికి పెద్ద శత్రువు అని, దానిని తుద ముట్టించడానికి ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఆదివారం ఆయన లండన్‌లోని వీహెచ్‌పీ హిందూ సెంటర్‌లో బ్రిటిష్- భారత తెలుగు సంస్కృతి సంఘం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ప్రసంగించారు. పహల్గాం ఉగ్రదాడి ప్రపంచ మానవాళి చరిత్రలోనే అత్యంత దుర్మార్గమైన, హేయమైన చర్య అని అన్నారు. దీనికి ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకున్నారని, భారతదేశం ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్థాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను నేలమట్టం చేసిందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ కేవలం సైనిక చర్య మాత్రమే కాదని, అది 145 కోట్ల మంది భారతీయుల సంకల్పం, ఐక్యతకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాద నిర్మూలనకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని కోరారు.

# మహోన్నత ఆదర్శమూర్తి ఫూలే

### వెనుకబడిన వర్గాల వికాసానికి స్ఫూర్తి ప్రదాత: పొన్నం



**హైదరాబాద్, మే 25:** సామాజిక సంస్కరణలు, సమానత్వం, విద్యావ్యాప్తికి ఎనలేని కృషి చేసిన మహోన్నతమైన ఆదర్శమూర్తి మహాత్మ జ్యోతిరావు ఫూలే అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మహాత్మా జ్యోతిరావు ఫూలే సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సామాజిక మార్పు, సంస్కరణలు, సమానత్వం, మహిళా సాధికారత కోసం జ్యోతిరావు ఫూలే, సావిత్రి బాయి ఫూలే దంపతులు అమూల్యమైన సేవలను అందించారని కొనియాడారు. ప్రముఖ సామాజిక వేత్త కంచె ఐలయ్య సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఫూలే సినిమాను తెలుగులో డబ్బింగ్ చేయించనున్నట్లు తెలిపారు. ఫూలే సినిమా వీక్షించిన వారిలో ప్రభుత్వ సహలదారు కేశవ రావు, సామాజిక వేత్త కంచె ఐలయ్య, ఎంపీలు సురేష్ షెట్కర్, అనిల్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తదితరులు ఉన్నారు.

# పార్టీ మీ జాగీరా?

### మీరేమైనా గుత్త పట్టారా?.. అక్కకు హక్కులు లేవా?
### కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ఆమె సన్నిహితుల పోస్టులు
### కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ఆమె సన్నిహితుల పోస్టులు
### కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ విమర్శనాస్త్రాలు
### కుట్రలపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నలు
### అధినేత నిర్ణయంపై బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్కంఠ
### కేసీఆర్‌తో కేటీఆర్ భేటీపై ఆసక్తికర చర్చ

**హైదరాబాద్, మే 25:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు.. ఆయన కుమార్తె కవిత రాసిన లేఖ వ్యవహారం, కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న ఆమె వ్యాఖ్యలు ఆ పార్టీలో రోజురోజుకూ మరింత చర్చనీయాంశంగా మారుతున్నాయి. కవితకు మద్దతుగా వాట్సాప్, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని పోస్టులు ఆమెకు వ్యతిరేకంగా కూడా వస్తున్నాయి. అయితే ఆదివారం.. కవితకు అత్యంత సన్నిహితంగా ఉండే ఒకరు పెట్టిన పోస్టు బీఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ ఆ పోస్టు ఉంది. పార్టీ అంతర్గత విషయాలు అంతర్గతంగానే మాట్లాడాలన్న కేటీఆర్.. పార్టీకి వ్యతిరేకంగా బహిర్గతంగా మాట్లాడిందెవరో చెప్పాలని అందులో పేర్కొన్నారు. కవిత రాసిన లేఖను ఎవరు బహిర్గతం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నాయని, పార్టీ స్పందించాలని కవిత అన్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రజాస్వామ్యయుతమైన పార్టీ అని, అందరికీ స్వేచ్ఛ ఉంటుందని చెప్పిన కేటీఆర్.. సమన్యాయం ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. కేటీఆర్‌పై, హరీశ్‌రావుపై ఆరోపణలు వస్తే కేసులు వేసేందుకు ముందుండే పార్టీ.. కవిత విషయంలో ఎందుకు అంటీముట్టనట్లు వ్యవహరించిందని ప్రశ్నించారు. పెద్దవారిపై జరుగుతున్న కుట్రలపైనే స్పందించకపోతే సామాన్య కార్యకర్తల పరిస్థితేంటని నిలదీశారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మీకు ఎలాంటి బాధ్యతలు లేవా? అని ఆ పోస్టులో ప్రశ్నించారు. పార్టీలో కుట్రలు చేసేవారిని, అంతర్గత విషయాలను బహిర్గతం చేసేవారిని వదిలి.. లేఖ రాసిన వారిని, కుట్రలు ఎదుర్కొంటున్న వారిని అనడంలో కేటీఆర్ ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. "కేటీఆర్ చాలా హుషారుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఏమైనా మీ జాగీరా? గుత్త పట్టారా? అక్కకు హక్కులు లేవా?" అని నిలదీశారు. ఈ పోస్టును ఉద్యమకారులు, కవితకు అత్యంత సన్నిహితులైన వారందరికీ పంపించారు. 'తెలంగాణ విత్ కవితక్క', 'వియ్ స్టాండ్ విత్ కవితక్క' పేరుతో సర్క్యులేట్ చేశారు. చివరిగా 'జై తెలంగాణ.. జై కేసీఆర్' నినాదంతో ముగించారు. కాగా, ఈ పోస్టుపై కూడా బీఆర్ఎస్ వర్గాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. కవిత ప్రమేయం లేకుండా, ఆమె అనుమతి లేకుండా పోస్టు చేసే ధైర్యం అత్యంత సన్నిహితులు చేయబోరని అంటున్నారు. మరోవైపు కవిత ధోరణి, వ్యవహారశైలి చూస్తుంటే.. పార్టీలో ఇక కొనసాగలేరేమోనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమె మాత్రం కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని చెబుతున్నారు. తాను రాసిన లేఖపై కవిత స్పష్టత ఇచ్చి రెండు రోజులైనా.. ఈ అంశంపై పార్టీ అధినేత కేసీఆర్ ఇంతవరకు స్పందించలేదు. దీంతో ఈ పరిణామాలు ఎటువైపునకు దారి తీస్తాయోనని గులాబీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. అసలు కవితను కేసీఆర్ పిలిచి మాట్లాడతారా? లేదా? అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. రోజులు గడుస్తున్న కొద్దీ శ్రేణుల్లో ఈ ఆసక్తి ఎక్కువగా పెరుగుతోంది. అయితే 'సామాజిక తెలంగాణ రావాలి' అంటూ కవిత గతంలో చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ కొంత ఆగ్రహంతో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏదైనా విషయంలో తనతో విభేదిస్తే కేసీఆర్‌కు నచ్చదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అటువంటి వ్యక్తుల ముఖం చూడటానికి కూడా ఇష్టపడరని అంటున్నారు. ప్రస్తుతం కవితకు కూడా బహుశా అదే పరిస్థితి ఉండవచ్చని చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో కేసీఆర్ వేచిచూసే ధోరణి అవలంబిస్తుంటారని, తొందరపడి స్పందించరని అంటుంటారు. స్పందిస్తే వారికి అనవసర ప్రచారం కల్పించినట్లు అవుతుందని, వారిని ప్రజల్లో పెద్దవాళ్లను చేశామన్న భావన కలుగుతుందన్న ధోరణిలో కేసీఆర్ ఉంటారని చెబుతుంటారు. మరోవైపు శనివారం ఎర్రవల్లి ఫామ్‌హౌసలో కేసీఆర్‌తో ఆయన కుమారుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. మధ్యాహ్నం అక్కడికి వెళ్లిన కేటీఆర్.. సాయంత్రం వరకు కేసీఆర్‌తోనే ఉన్నారు. ఆ సందర్భంలో పార్టీలో వ్యక్తమయ్యే భిన్నాభిప్రాయాలకు తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదని కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటి పరువు రచ్చకెక్కడంతో డ్యామేజ్ కంట్రోల్ ఎలా చేస్తారా.. అని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. కవిత అంశంపై ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టకపోతే అనవసరంగా విపక్షాలకు ఆయుధాలను ఇచ్చినట్లవుతుందని పార్టీ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. త్వరగా డ్యామేజ్ కంట్రోల్ చేయకుంటే ముమ్ముందు ఈ అంశాన్ని అధికార, విపక్షాలు సీరియల్‌గా సాగదీసే అవకాశం ఉందని అంటున్నారు.



# మూడు రోజుల్లో రాష్ట్రానికి నైరుతి

### రేపు బంగాళాఖాతంలో అల్పపీడనం
### నేడు, రేపు తెలంగాణకు భారీ వర్షసూచన

విశాఖపట్నం/హైదరాబాద్, మే 25: నైరుతి రుతుపవనాలు ఆదివారం మహారాష్ట్రలోనికి ప్రవేశించాయి. అరేబియా సముద్రంలో అనేక ప్రాంతాలు, కర్ణాటకలో పలు ప్రాంతాలు, వీటికి ఆనుకొని ఉన్న మహారాష్ట్రలో కొంత భాగం, బంగాళాఖాతంలో మరికొన్ని ప్రాంతాలు, ఈశాన్య భారతంలో మణిపూర్, నాగాలాండ్‌లో పలు ప్రాంతాల వరకు రుతుపవనాలు విస్తరించాయి. రానున్న మూడు రోజుల్లో కర్ణాటక, మహారాష్ట్రతోపాటు ఏపీ, తెలంగాణలో కొన్ని భాగాలు, తమిళనాడులో మిగిలిన భాగాలు, ఈశాన్యభారతంలో మరిన్ని ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించనున్నట్టు వాతావరణ శాఖ తెలిపింది. అయితే ఆదివారంనాటికి మధ్యమహారాష్ట్రలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలహీనపడిన తర్వాత దాని అవశేషాలు (ఉపరితల ఆవర్తనం) తెలంగాణ, కోస్తాంధ్ర మీదుగా పశ్చిమమధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి అక్కడ అల్పపీడనంగా మారుతుందని పలు వాతావరణ మోడళ్లు అంచనా వేస్తున్నాయి. ఇది తర్వాత బలపడి ఉత్తర వాయువ్యంగా ఉత్తర ఒడిశా వైపు పయనించనుంది. దీనివల్ల రుతుపవనాలు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఏపీ, దానికి ఆనుకుని ఒడిశా పరిసరాల వరకు ఈ నెల 27వ తేదీనే విస్తరించనున్నాయని కొందరు నిపుణులు అంచనా వేస్తున్నారు.

# ఎమ్మెల్సీ కవిత లేఖపై స్పందించిన మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్:మే 25**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. తాజాగా.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ లేఖపై స్పందించారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు కాకుండా కవిత, రాసిన లేఖ ప్రస్తావన తేకుండానే.. కేటీఆర్ ఘాటుగా స్పందించారు..లోక్ సభ ఎన్నికల ముందు పార్లమెంట్ నియోజకవర్గా ల వారిగా సమావేశం పెట్టాం. వేల మంది కార్యకర్తలతో కూర్చొని పార్టీలోని అంశాలు, స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించాం. ఈ క్రమంలో కొందరు నేతలు అక్కడే మైక్ లో మాట్లాడి వారు చెప్పాల్సిన విషయాలు చెప్పారు. కొందరు చిట్టీల మీద రాసిచ్చినోళ్లు ఉన్నారు.. కొందరు కేసీఆర్ కు ఉత్తరం అందించండి అని చెప్పి ఉత్తరాలు అందించిన వారు ఉన్నారు. మా పార్టీ అధ్యక్షుడికి సూచనలు చేయాలంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టే మా పార్టీ అధ్యక్షుడికి మా పార్టీ నాయకులు ఎవరైనా సరే సూచనలు చేయొచ్చు. అయితే, కొన్ని విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటుంది. పార్టీ ఫోర మ్స్ ఉన్నాయి.. అధ్యక్షుల వారితో కలిసే అవకాశం ఉంది. లేదా ఆఫీస్ బేరర్స్ ఉన్నారు. వారిని కలిసి ఏమైనా ఉంటే చెప్పుకొనే అవకాశం ఉంది. అంతర్గతంగానే కొన్ని విషయాలు మాట్లాడితే బాగుంటుంది. పార్టీలో అందరికీ ఈ నియమం వర్తిస్తుంది. ఈ పార్టీలో ప్రత్యేకంగా ఎవరూ లేరు.. అందరూ కార్యకర్తలే అంటూ కవిత పేరును, ఆమె రాసిన లేఖను ప్రస్తావించకుండా కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. కోవర్టులు వాళ్లకు వాళ్లే బయటపడ తారు అంటూ కేటీఆర్ అన్నారు.

# రేవంత్ లౌక్యం తెలిసిన సీఎం !



భారతీయ జనతా పార్టీతో యుద్ధమే అని ప్రకటించుకున్న తర్వాత ముఖ్యమంత్రి హోదాలో ఉన్న కేసీఆర్ ఎప్పుడూ ప్రధాని హోదాలో ఉన్న మోదీతో ఎదురుపడేందుకు ఆసక్తి చూపించలేదు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చినా సరే స్వాగతం చెప్పడానికి కేసీఆర్ కు మనసు అంగీకరించలేదు. ఇక నీతి ఆయోగ్ లాంటి సమావేశాల్లో అసలు పాల్గొనలేదు. దీంతో మోదీతో కేసీఆర్ బంధం పూర్తిగా తెగిపోయింది. నిజానికి అంతగా దూరం పెంచుకోవాల్సిన అవసరం లేదు. రాజకీయంగా విబేధించడం వేరు.. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం వేరు. ఈ తేడాను కేసీఆర్ గుర్తించలేకపోయారు.ప్రస్తుతం దేశంలో ఉన్న ముఖ్యమంత్రుల్లో మోదీని తీవ్రంగా వ్యతిరేకించేవారిలో స్టాలిన్ మొదటి వరుసలో ఉంటారు. కానీ ఆయన నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యారు. మోదీతో వ్యక్తిగతంగా నవ్వుతూ మాట్లాడారు. ఇలాంటి లౌక్యాన్ని రేవంత్ రెడ్డి పాటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ సీఎంగా ఉన్నప్పటికీ.. రాజకీయాలకు సంబంధం లేని అధికారిక వ్యవహారాల్లో ప్రధాని మోదీతో సన్నిహితంగా మెలుగు ున్నారు. దాని వల్ల పార్టీ హైకమాండ్ లో తనపై అనుమానం తలెత్తుతుందని ఆయన సందేహపడటం లేదు. రాజకీయంగా విబేధించాల్సిన చోట గట్టిగానే తన వాయిస్ వినిపిస్తున్నారు. రేవంత్ రెడ్డి డబుల్ గేమ్ ఆడుతున్నారని కొంత మంది విమర్శలు చేయవచ్చు కానీ..రేవంత్ రాజకీయంగా ఎప్పుడూ బీజేపీ, మోదీని సమర్థించే ప్రయత్నం చేయలేదు. పాలన చేయాల్సింది రేవంత్ కాబట్టి కేంద్రం సహకారం ఎంత అవసరమో ఆయనకు బాగా తెలుసు కాబట్టి దానికి తగ్గట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ మాత్రం లౌక్యం తెలియక కేసీఆర్ ఇబ్బంది పడ్డారు. రేవంత్ చాలా చాకచక్యంగా..లౌక్యంగా రాజకీయం చేస్తున్నారు.

# పాకిస్థాన్ ఒక విఫల రాజ్యం

### అది ఉగ్రవాదానికి అడ్డా.. బహ్రెయిన్‌లో ఎంపీ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు.




బహ్రెయిన్‌లో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర వ్యాఖ్యలు పాకిస్థాన్‌ను “విఫల రాజ్యం”గా అభివర్ణించిన ఒవైసీఉగ్రవాదానికి పాక్ ఊతమిస్తోందని, దాన్ని ఆపాలని డిమాండ్భారత్ సహనాన్ని తక్కువగా అంచనా వేయొద్దని పాక్‌కు గట్టి హెచ్చరికబీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని అఖిలపక్ష బృందంలో ఒవైసీఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాకిస్థాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పాకిస్థాన్‌ను ఒక ‘విఫల రాజ్యం’గా అభివర్ణిస్తూ, ఆ దేశం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీజేపీ ఎంపీ బైజయంత్ పాండా నేతృత్వంలోని భారత అఖిలపక్ష బృందం నిన్న బహ్రెయిన్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా అక్కడి ప్రముఖులతో జరిగిన సమావేశంలో ఒవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు. “గత కొన్నేళ్లుగా భారత్ ఎదుర్కొంటున్న ఉగ్రవాద ముప్పు గురించి ప్రపంచానికి తెలియజేయడానికే మా ప్రభుత్వం మమ్మల్ని ఇక్కడికి పంపింది. దురదృష్టవశాత్తు ఈ ఉగ్రవాదం వల్ల మేం ఎంతోమంది అమాయకుల ప్రాణాలను కోల్పోయాం. ఈ సమస్యకు పాకిస్థాన్ మూల కారణం. ఆ దేశం ఉగ్రవాద గ్రూపులకు మద్దతు ఇవ్వడం, నిధులు సమకూర్చడం ఆపేంత వరకు ఈ సమస్య పరిష్కారం కాదు” అని ఒవైసీ స్పష్టం చేశారు.ప్రతి భారతీయుడి ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోందని ఒవైసీ తెలిపారు. “పాకిస్థాన్ మరోసారి ఇలాంటి దుస్సాహసానికి పాల్పడితే వారు ఊహించని దానికంటే తీవ్రమైన ప్రతిస్పందన ఉంటుంది” అని హెచ్చరించారు. తీవ్రమైన కవ్వింపు చర్యలు ఎదురైనా భారత్ ఎప్పుడూ సంయమనం పాటిస్తూ వస్తోందని గుర్తుచేశారు. పహల్గామ్ దాడిని ప్రస్తావిస్తూ ఉగ్రవాదం సృష్టిస్తున్న మానవ విషాదాన్ని ఆయన వివరించారు. “ఆరు రోజుల క్రితం పెళ్లయిన మహిళ ఏడో రోజే వితంతువుగా మారింది. రెండు నెలల క్రితం వివాహమైన మరో మహిళ కూడా ఈ దాడిలో తన భర్తను కోల్పోయింది” అని ఆవేదన వ్యక్తం చేశారు. “మా రాజకీయ అభిప్రాయాలు వేరైనా, దేశ సమగ్రత విషయంలో మేమంతా ఒక్కటే. ఈ విషయాన్ని మా పొరుగు దేశం ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి” అని ఒవైసీ అన్నారు.భారతదేశానికి తన పౌరులనే కాకుండా, దేశంలో నివసించే ప్రతి ఒక్కరి భద్రతను కాపాడటానికి కావలసిన శక్తిసామర్థ్యాలు న్నాయని ఒవైసీ నొక్కిచెప్పారు. “పాకిస్థాన్ లాంటి విఫల రాజ్యం నుంచి వస్తున్న అన్ని రకాల ముప్పులను మన వాయు రక్షణ వ్యవస్థలు, సాంకేతిక పరిజ్ఞానం సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి” అని ఆయన తెలిపారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులను అరికట్టేందుకు అంతర్జాతీయ సహకారం చాలా అవసరమని ఒవైసీ పేర్కొన్నారు. బైజయంత్ పాండా నేతృత్వంలోని ఈ ప్రతినిధి బృందంలో ఒవైసీతో పాటు గులాం నబీ ఆజాద్, బీజేపీ ఎంపీలు నిషికాంత్ దూబే, ఫాంగ్నాన్ కొన్యాక్, ఎన్‌జేపీ ఎంపీ రేఖా శర్మ, ఎంపీ సత్నామ్ సింగ్ సంధు, రాయబారి హర్ష్ ష్రింగ్లా తదితరులు ఉన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్పందన, సీమాంతర ఉగ్రవాదంపై దేశం సాగిస్తున్న పోరాటం గురించి అంతర్జాతీయ భాగస్వాములకు వివరించడమే ఈ బృందం పర్యటన ముఖ్య ఉద్దేశం. ఈ బృందం సౌదీ అరేబియా, కువైట్, బహ్రెయిన్, అల్జీరియా దేశాల్లో పర్యటించనుంది. ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని స్పష్టం చేయడం, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడం ఈ పర్యటన లక్ష్యాల్లో భాగం.

# టాలీవుడ్ నిర్వీర్యం ఈ పాపం ఎవరిది



ధియేటర్లు మూసివేత” ఈ ఆలోచన ఎలా వచ్చిందో కానీ తమను తాము గొయ్యి తీసి పాతి పెట్టుకుంటున్నామని టాలీవుడ్ పెద్దలకు ఆలోచన రాకపోవడం విచిత్రమే అనుకోవచ్చు. ఎందుకంటే ఇప్పటికే ధియేటర్లకు వచ్చి చూసేవారు తగ్గిపోయారు. సినిమాధియేటర్ స్థాయిలో విజువల్, సౌండ్ అందించే పరికరాలు ఇళ్లల్లోకి వచ్చేశాయి. ఇలాంటి సమయంలో ఏ మాత్రం నిర్వహణ సరిగా ఉండని ధియేటర్లలో సినిమాలు చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపించడం లేదు. సింగిల్ స్క్రీన్ల వైపు అసలు రావడం లేదు. ఇలాంటి సమయంలో ఏదో , ఎవరినో బెదిరిద్దామని ధియేటర్ల మూసివేత అన్న పాచిక వేశారు. ఇప్పుడు రివర్స్ అయింది.

**ధియేటర్ల మాఫియాతోనే అసలు సమస్య**

టాలీవుడ్ కొంత మంది గుప్పిట్లో ఉందన్నది అందరికీ తెలిసిన విషయం. ఆ కొంత మంది ఎందుకు టాలీవుడ్ పై పట్టు పెంచుకుంటున్నారన్నది కూడా అందరికీ తెలుసు. సింగిల్ స్క్రీన్లను రెంటల్ విధానంలోకి తెచ్చి.. తాము రెంట్స్ కు తీసుకుని గుప్పిట్లో పెట్టుకున్నారు. పండగ సీజన్లలో సినిమాలు విడుదలవుత ున్నాయంటే.. ఆ ధియేటర్లు ఎవరి గుప్పిట్లో ఉన్నాయో వారి సినిమాలకే ఎక్కువ ధియేటర్లు వస్తాయి. ఆ వ్యక్తి డబ్బింగ్ సినిమా రిలీజ్ చేయాలనుకుంటే దానికే అత్యధిక ధియేటర్లు దక్కుతాయి. పండగ సీజన్ లో తమిళనాడులో తెలుగు సినిమాకు రెండు ధియేటర్లు కూడా దొరకవు. కానీ ఇక్కడ వందల ధియేటర్లలో తమిళ డబ్బింగ్ రిలీజవుతుంది.

**రాజకీయాల కోసం టాలీవుడ్ ను నాశనం చేస్తారా ?**

ఇప్పుడీ ధియేటర్ మాఫియా రాజకీయ కుట్రలు చేయడానికి తమ నెత్తిమీద తాము చేయి పెట్టుకుంది. రాజకీయాలు అతీతం కాదు కానీ..తమ ఉనికి బలంగా చూపించే తమ వ్యాపారాన్నే పణంగా పెట్టిచేయాలను కోవడం ఆశ్చర్యమే. టాలీవుడ్ లో ఎంతటి ఘోర పరిస్థితులు ఉన్నాయో కళ్ల ముందు కనిపిస్తోంది. ఒకప్పుడు ధియేటర్ రెవిన్యూకు తగ్గట్లుగా మార్కెట్ జరిగేది. ఇప్పుడు బడ్జెట్ లో ధియేటరికల్ రైట్స్ సగం వాల్యూ చేస్తే చాలు అన్నట్లుగా మారిపోయింది. ఇంతగా దిగజారి పోతున్నా.. పరిశ్రమను గుప్పిట్లో పెట్టుకున్న పెద్దలు మారడం లేదు.

**కూర్చున్న కొమ్మను నరుక్కుంటే ఏం జరుగుతుంది?**

కొంత మంది గుప్పిట్లో టాలీవుడ్ ఉన్నంత కాలం మెరుగుపడే పరిస్థితి ఉండదు. రాజకీయాలతో కుళ్లిపోతుంది. ఈ నలుగురు అయినా బాగుపడ తారన్న సూచనలు లేవు. ఓ సినిమా తీసి నిండా మునిగిపోయి.. మరో సినిమా హిట్ తో కోలుకున్నామని లేకపోతే దివాలా తీసేవాళ్లమని కన్నీరు పెట్టుకునే వాళ్లు.. టాలీవుడ్ భవిష్యత్ ను నిర్వీర్యం చేయడం విషాదమే. వారు కూడా దివాలా తీస్తారు.. వాళ్లతో పాటు టాలీవుడ్ నూ. ఈ పాపం వాళ్లదే.

## ఫామ్ హౌస్లో KCRని కలిసిన KTR



TG: BRS అధినేత, మాజీ సీఎం కేసీఆర్ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కుమారుడు కేటీఆర్ ఎర్రవల్లి ఫామ్హౌస్లో కలిశారు. ఈ భేటీలో పలు కీలక అంశాలు చర్చించే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. ముఖ్యంగా సోదరి కవిత రాసిన లేఖ, దాని పర్యావసానాలపై చర్చించేందుకే తండ్రితో భేటీ అయ్యారని సమాచారం

## ఫేక్ ట్రేడింగ్ యాప్‌తో రిటైర్డ్ ఉన్నతాధికారికి రూ.6.8 కోట్ల టోకరా ముగ్గురి అరెస్ట్




నకిలీ స్టాక్ ట్రేడింగ్ యాప్‌తో రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారికి మోసం బాధితుడు కృష్ణన్ కుమార్ కౌశల్ రూ.6.8 కోట్లు నష్టపోయిన వైనం కేరళకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన చెన్నై పోలీసులు మోసగించిన డబ్బు హవాలా, క్రిప్టో ద్వారా విదేశాలకు తరలింపుఇదే కేసులో గతంలో ఢిల్లీ ప్రాంతంలో ఐదుగురి అరెస్టుఆన్‌లైన్ పెట్టుబడుల పేరుతో జరుగుతున్న మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ఇటీవల, నకిలీ స్టాక్ ట్రేడింగ్ యాప్‌ను నమ్మిన తమిళనాడుకు చెందిన ఒక రిటైర్డ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) అధికారి ఏకంగా రూ.6.8 కోట్లు పోగొట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి గ్రేటర్ చెన్నై పోలీసులు కేరళకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.వివరాల్లోకి వెళితే.. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కృష్ణన్ కుమార్ కౌశల్ (60), 1990 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి. ఆయన తమిళనాడు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్‌గా జూలై 2024లో పదవీ విరమణ చేశారు. రెండు నెలల క్రితం ఆయన పోలీసులకు ఫిర్యాదు చేస్తూ, తన జీవితాంతం సంపాదించిన డబ్బు, పదవీ విరమణ ప్రయోజనాలు, ఇంటి అమ్మకం ద్వారా వచ్చిన సొమ్మును నకిలీ పెట్టుబడి యాప్‌ల ద్వారా మోసపోయానని తెలిపారు.పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణన్ కుమార్‌కు డిసెంబర్ 2024లో వాట్సాప్ ద్వారా కొన్ని సందేశాలు అందాయి. వాటి ద్వారా ‘ఎస్ఎంసీ అపెక్స్’, ‘శాండా క్యాపిటల్’ అనే రెండు నకిలీ పెట్టుబడి యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్‌లుగా పరిచయం చేసుకున్న మోసగాళ్లు, అధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. దీంతో, జనవరి 2025 మొదటి వారం నుంచి నెలాఖరులోగా సుమారు రూ.6.58 కోట్లను వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు.అయితే, యాప్‌లో షేర్ల విలువ రోజూ పెరుగుతున్నట్లు చూపించినా, అధికారిక స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ, బీఎస్ఈ) గణాంకాలతో పోల్చి చూసినప్పుడు తేడాలు కనిపించడంతో కృష్ణన్ కుమార్ అనుమానం వ్యక్తం చేశారు. “యాప్‌లో చూపిన షేర్ల విలువ రోజూ పెరిగేది, కానీ అధికారిక స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటాతో సరిచూస్తే ఆ విలువలు సరిపోలలేదు” అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు.మోసపోయానని గ్రహించిన ఆయన, జాతీయ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ (1930)కు ఫిర్యాదు చేసి, చెన్నై పోలీసుల సైబర్‌క్రైమ్ వింగ్‌ను ఆశ్రయించారు. ఇన్‌స్పెక్టర్ పీర్ బాషా నేతృత్వంలోని ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టి, మోసపూరిత బ్యాంకు ఖాతాల ఆధారంగా కేరళలో నిందితులను గుర్తించింది. ఎర్నాకులంకు చెందిన శ్రీజిత్ ఆర్.నాయర్ (47), కోజికోడ్‌కు చెందిన అబ్దుల్సాలు (47), మలప్పురంకు చెందిన మహమ్మద్ ఫర్వాయిజ్ (44)లను అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై చెన్నైకి తరలించి జ్యుడీషియల్ కస్టడీకి పంపారు.ఈ ముగ్గురూ సైబర్ నేరగాళ్ల తరఫున బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. మోసగించిన డబ్బును హవాలా మార్గాల ద్వారా విదేశాలకు తరలించి, ఆపై బినాన్స్ ట్రేడింగ్ యాప్ ద్వారా యూఎస్‌డీటీ క్రిప్టోకరెన్సీగా మార్చినట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ కేసుకు సంబంధించి గతంలో ఢిల్లీ, పరిసర ప్రాంతాలకు చెందిన మరో ఐదుగురిని అరెస్టు చేసినప్పటికీ, కేరళకు చెందిన ఈ ముగ్గురూ డబ్బును క్రిప్టో లావాదేవీల ద్వారా మళ్లించడంలో కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తెలిపారు. “ఈ నిందితులు తమిళనాడులోని ఇతర ప్రాంతాలతో పాటు, వివిధ రాష్ట్రాల్లోనూ ఇలాంటి మోసాలకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నాం” అని ఒక సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించారు.

### కర్నాటక రామలింగ మఠాధిపతి

## లోకేశ్వరస్వామి అరెస్ట్



బెళగావిలో 17 ఏళ్ల యువతి పై స్వామీజీ అత్యాచారం రాయచూర్‌లోని ఓ లాడ్జిలో 2 రోజుల పాటు అత్యాచారం బాలికను బాగల్‌కోటేకు తీసుకెళ్లి మళ్లీ అత్యాచారం మహాలింగపుర బస్టాండ్‌లో బాలికను వదిలేసిన స్వామివిషయం ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరింపులోకేశ్వరస్వామిపై అత్యాచారం, కిడ్నాప్ కేసు నమోదు...

# కవితపై కేటీఆర్, హరీష్ కుట్ర నిజమేనా



అన్నా, చెల్లెళ్ల మధ్య విబేధాలు నిజమేనా? ఇద్దరి మధ్య ఏ పొరపొచ్చాలు లేకపోతే. తాజాగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కేటీఆర్ తన చెల్లి పేరును ఎందుకు ప్రస్తావించలేదు?కేసీఆర్ దేవుడు , ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేసినా వాటిపై స్పందించేందుకు కేటీఆర్ ఎందుకు నిరాకరించారు? కవిత రాసిన లేఖ కేటీఆరే లీక్ చేయించారా?నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ పేరు ఉండటంతో రాజీనామా చేయాలని డిమాండ్ తో కేటీఆర్ ప్రెస్ మీట్ నిర్వహించారని చెబుతున్నా, కవితకు కౌంటర్ ఇచ్చేందుకే మీడియా సమావేశం నిర్వహించినట్టుగా తెలుస్తోంది. ఎందుకంటే నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జ్ షీట్ లో రేవంత్ పేరును ప్రస్తావించడంతో కేటీఆర్ శుక్రవారం ఉదయమే ట్వీట్ చేశారు. తాను చెప్పాలనుకున్నదంతా ఎక్స్ వేదికగా చెప్పేశారు. ఇంచుమించు శనివారం మాట్లాడినదంతా నిన్నే ట్వీట్ రూపంలో తన అభిప్రాయాన్ని చెప్పేశారు. అయినా నేడు అదే అంశంపై ప్రెస్ మీట్ పెట్టారంటేనే ఎక్కడో తేడా కొట్టేసింది .అయినా మీడియా ముందుకు వచ్చిన కేటీఆర్.. కవిత లేఖపై స్పందించినా ఆమె పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. పైగా పరోక్షంగా ఆమెకు వార్నింగ్ ఇచ్చారు. అంతర్గత విషయాలు లోపలే మాట్లాడుకోవాలని , బయటకు వచ్చి మాట్లాడవద్దని సున్నితంగా హెచ్చరించారు కేటీఆర్. కవిత చేసిన దేవుడు, దయ్యాలు అనే విషయంపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. అయన వాటి గురించి ఇప్పుడెందుకు అని దాటవేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆయన దీనిపై స్పష్టత ఇవ్వాల్సింది కానీ వివరణ ఇచ్చేందుకు నిరాకరించారంటేనే కవిత- కేటీఆర్ మధ్య గ్యాప్ ఉందనేది క్లియర్ గా అర్థం అవుతోంది.తాను రాసిన లేఖ లీక్ కావడం వెనక కుట్ర జరిగిందని కవిత ఆరోపించారు. ఇది పార్టీలోని కొంతమంది చేసిన కుట్రలేనని చెప్పారు. ఆ అవసరం ఎవరికీ ఉంటుంది అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. కవిత అమెరికా వెళ్లాక కేటీఆర్ %-% హరీష్ రావు భేటీ కావడం, ఆ తర్వాత ఈ లేఖ లీక్ కావడం, కవిత కామెంట్స్ పై కేటీఆర్ నేరుగా సమాధానం ఇవ్వకపోవడం పట్ల కేటీఆరే ఆ లేఖ లీక్ చేసి ఉంటారనే అనుమానాలకు బలం చేకూరుతోంది. కవిత సన్నిహితులు కూడా కేటీఆర్ పైనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# కేరళను తాకిన 'నైరుతి'

## 16 ఏళ్ల తర్వాత రాష్ట్రానికి త్వరగా రుతుపవనాలు

ఖరీఫ్ సీజన్ కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న రైతులకు చల్లని కబురు వచ్చేసింది. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. మరో రెండు, మూడు రోజుల్లోనే ఇవి ఏపీలోకి విస్తరించే అవకాశముంది. వీటి ప్రభావంతో జూన్ రెండో వారం నుంచి రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈసారి మాత్రం చాలా ముందుగానే నైరుతి వచ్చేసింది. అంచనాల కంటే ముందుగానే రుతుపవనాలు రావడం 16 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2009లో మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళను(Kerala) తాకాయి. గతేడాది మే 30న రాగా 2023లో వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న నైరుతి దేశంలోకి ప్రవేశించింది. ఇక, 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న రుతుపవనాలు కేరళకు(Kerala) వచ్చాయి.ఈ నేపథ్యంలో ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం. దేశ వ్యవసాయ ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై వర్షాలు ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ క్రమంలో 2025 నాటికి సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని IMD అంచనా వేసింది. ముందస్తు వర్షాలు వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, నూనెగింజల విత్తనాలను పెంచుతాయని రబీ సీజన్‌కు ముందు జలాశయాల నీటి మట్టాన్ని పెంచుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి




.మరోవైపు, అరేబియా సముద్రంలో దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారింది. ఇది గంటకు 6 కిలోమీటర్ల వేగంతో తూర్పు వైపు కదలుతోంది. మరికొన్ని గంటల్లో ఇది రత్నగిరి, దపోలి మధ్య దక్షిణ కొంకణ్ తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో పశ్చిమ తీరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# చోరీకి గురైన ఫోన్లు కొరియర్‌లో తిరిగొస్తున్నాయి.. ఎలాగంటే

- సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దేశవ్యాప్తంగా చోరీకి గురైన ఫోన్లు గుర్తింపు
- ఐఎంఈఐ నంబర్ ఆధారంగా మొబైళ్లను ట్రాక్ చేస్తున్న వ్యవస్థ
- ఘజియాబాద్ పోలీసులు సుమారు 1200 ఫోన్లు స్వాధీనం
- వివిధ రాష్ట్రాల వారు పోలీసులకు ఫోన్లు కొరియర్ ద్వారా వాపస్
- ఫోన్ల రికవరీ రేటును మెరుగుపరిచేందుకు రాష్ట్రాల చర్యలు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ మంచి రికవరీ రేటు నమోదు




దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్ల చోరీలను అరికట్టి, పోగొట్టుకున్న ఫోన్లను బాధితులకు చేరవేయడంలో కేంద్ర ప్రభుత్వ 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్' (CEIR) పోర్టల్ కీలకపాత్ర పోషిస్తోంది. ఐఎంఈఐ (%×వీజు×%) నంబర్ ఆధారిత ఈ వ్యవస్థ ద్వారా, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న లక్షలాది ఫోన్లు వాటి అసలు యజమానులను చేరుతున్నాయి. ముఖ్యంగా, ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ పోలీసులు ఈ విధానంతో వేల ఫోన్లను రికవరీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**ఘజియాబాద్ పోలీసుల విజయం... కొరియర్‌లో ఫోన్లు**

ఘజియాబాద్ పోలీసులకు వివిధ రాష్ట్రాల నుండి దొంగ ఫోన్లు కొరియర్ల ద్వారా వెనక్కి వస్తున్నాయి. సీఈఐఆర్ ద్వారా ట్రాక్ చేసి, ఫోన్ వాడుతున్న వారిని పోలీసులు సంప్రదించడమే ఇందుకు కారణం. తెలియక సెకండ్ హ్యాండ్‌లో కొన్నవారు కూడా ఫోన్లను తిరిగి పంపిస్తున్నారు. ఉదాహరణకు, ఘజియాబాద్ వాసి రంజీత్ ఝా పోగొట్టుకున్న ఫోన్‌ను పుల్వామాలో గుర్తించి, కొరియర్ ద్వారా రప్పించారు. బస్సులో ఫోన్ పోగొట్టుకున్న బినోద్ కుమార్ గుప్తాకు కూడా తన ఫోన్ భటిండా నుంచి తిరిగి లభించింది. "ఫోన్ మళ్లీ దొరుకుతుందని ఊహించలేదు" అని బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లలో ఘజియాబాద్ పోలీసులు సుమారు 1200 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఏడాది, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పోలీసు కార్యాలయాలకు, స్టేషన్లకు ప్రతిరోజూ వందలాది చిన్న పార్శిళ్లు వస్తున్నాయి. ఇవన్నీ దొంగిలించబడిన ఫోన్లను తిరిగి పంపిస్తున్న వారు పంపినవే. ఉదాహరణకు, పుల్వామాకు చెందిన 35 ఏళ్ల వ్యక్తి ఆరు నెలల క్రితం స్థానిక దుకాణంలో తక్కువ ధరకు ఒక సెకండ్ హ్యాండ్ ఫోన్ కొన్నాడు. ఫోన్ కండిషన్, బ్యాటరీ లైఫ్ చూసి సంతృప్తి చెంది కొనుగోలు చేశాడు. కానీ, నెల రోజుల తర్వాత ఆ ఫోన్ ఘజియాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రంజీత్ ఝాదని అతనికి తెలిసింది.రంజీత్ ఝా 2023 అక్టోబర్ 16న ఢిల్లీలో ఉద్యోగ ఇంటర్వ్యూ కోసం ఘజియాబాద్‌లోని తన ఇంటి నుండి బయలుదేరాడు. న్యూ బస్ అడ్డా మెట్రో స్టేషన్‌కు వెళ్లే ఆటోలో ఎక్కాడు. "ఆటోలో ఉన్నప్పుడు మా నాన్న నాకు ఫోన్ చేశారు. కాల్ మాట్లాడిన తర్వాత ఫోన్‌ను జేబులో పెట్టుకోకుండా చేతిలోనే పట్టుకున్నాను" అని ఝా తెలిపాడు. ఇంటర్వ్యూ ఆలోచనల్లో ఉండటంతో ఫోన్ ఎప్పుడు చేజారిందో గమనించలేదు. టికెట్ కౌంటర్ వద్ద డబ్బులు చెల్లించేటప్పుడు ఫోన్ పోయిన విషయం గ్రహించి, పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

**దేశవ్యాప్త గణాంకాలు... తెలుగు రాష్ట్రాల్లోనూ పురోగతి**

మే 16, 2023 నుండి దేశవ్యాప్తంగా 50 లక్షలకు పైగా మొబైల్ ఫోన్ల వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో చేరగా, 31 లక్షల ఫోన్లు బ్లాక్ చేయబడ్డాయి, 19 లక్షలు గుర్తించారు. వీటిలో 4.22 లక్షల ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో 1.1 లక్షల ఫోన్లు గుర్తించగా 27,537 రికవరీ అయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ సీఈఐఆర్ సత్ఫలితాల నిస్తోంది. తెలంగాణలో 1.8 లక్షల ఫోన్లు గుర్తించగా, 78,842 రికవరీ కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 67,454 ఫోన్లు గుర్తించి 24,198 తిరిగి యజమానులకు చేర్చారు. కర్ణాటక (78,507 రికవరీ) కూడా మెరుగైన పనితీరు కనబరిచింది.

**సవాళ్లు... నిరంతర పర్యవేక్షణ**

అయితే, ఐఎంఈఐ నంబర్‌ను ట్యాంపర్ చేస్తే ఫోన్‌ను గుర్తించడం కష్టమని ఘజియాబాద్ అదనపు సీపీ అలోక్ ప్రియదర్శి తెలిపారు. "ట్రాకింగ్ ప్రక్రియ సంక్లిష్టమైనది, సమయం తీసుకుంటుంది. ఫోన్లు స్విచ్ ఆఫ్ కావడం, వివిధ రాష్ట్రాల్లో ఉండటం ఆటంకాలు కలిగంచే అంశాలు" అని ఆయన అన్నారు. అయినప్పటికీ, ఐఎంఈఐ మార్చని లక్షలాది ఫోన్లను గుర్తించడం సాధ్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. సిబ్బంది కొరత, కేసుల భారం వంటి కారణాల వల్ల... గుర్తించిన ఫోన్లకు, రికవరీ అయిన ఫోన్లకు మధ్య వ్యత్యా సం ఉంటోంది. రికవరీ ప్రక్రియను వేగవంతం చేయడానికి రాష్ట్రాలు చర్యలు తీసుకుంటున్నాయి. ఈ వ్యవస్థతో, దొంగఫోన్ వాడితే దొరికిపోయే అవకాశాలు గణనీయంగా పెరిగాయి.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సత్తి







**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :** పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ నల్లమిల్లి కాంతమ్మ (పెదపర్తి), రాష్ట్ర బూత్ కమిటీస్ వింగ్ సెక్రటరీ బొడ్డు ముత్యాలరావు (బిక్కవోలు),రాష్ట్ర పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ గా మండ రాజారెడ్డి(గొల్లల మామిడాడ)ని నియమిం చినట్టు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా వివిధ విభాగాల పదవులకు నియా మకమైన నేతలకు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు .నియామకానికీ సహకరించిన పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు వేణు గోపాల్, యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా కి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.


## "అన్న క్యాంటీన్" భవన నిర్మాణానికి నల్లమిల్లి శంకుస్థాపన





**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పేద ప్రజలకు పట్టెడు అన్నం పెట్టి వారి ఆకలిని తీర్చేందుకు ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్లు పేదలకు ఒక వరమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళా వేదిక ప్రాంతంలో రూ.61 లక్షల వ్యయంతో నిర్మించే అన్నా క్యాంటీన్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.దీనికి ముందు రామవరం లో రూ. 27.20 లక్షల వ్యయంతో ఆరుచోట్ల నిర్మించే రిటైనింగ్ వాల్,రూ. నాలుగు లక్షల వ్యయంతో ఎస్ సి కాలనీలో నిర్మించే డ్రైన్ కి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), కర్రి వెంకటరామారెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు, కర్రి శేషారత్నం, ఓగిరెడ్డి రాధ,మామిడిశెట్టి శ్రీను, సర్పంచ్ వారా కుమారి, సత్తి దేవదాన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్లా AP: CM చంద్రబాబు



AP: జపాన్ను దాటేసి భారత్ నాలుగో అతి పెద్ద ఆర్థికశక్తిగా ఎదగడంపై CM చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. 'ప్రధాని మోదీ నాయకత్వంతోనే ఇది సాధ్యమైంది. IMF డేటా ప్రకారం 2028 కల్లా భారత్ జర్మనీని కూడా దాటేస్తుంది. వికసిత్ భారత్ 2047 కలను సాకారం చేసేందుకు అన్ని రాష్ట్రాలు కలిసి రావాల్సిన సమయం ఇది. స్వర్ణాంధ్రప్రదేశ్2047 లక్ష్యంతో.దేశాభివృద్ధికి AP గ్రోత్ ఇంజిన్లా మారబోతోంది' అని రాసుకొచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం కీలక భూమిక

**- టీజే ఎఫ్ రజితోత్సవ గోడపత్రిక ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు అనే ఏకైక నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రజోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ ను ఆదివారం టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయా సార్ ,కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీరు నాగరాజ్ లతో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో అల్లం నారాయణ నేతృత్వంలో ఆవిర్భవించిన జర్నలిస్ట్ ఫోరం స్వరాష్ట్ర ఆకాంక్ష సహకారం అయ్యేవరకు అన్ని రాజకీయ శక్తులను , ప్రజా సంఘాలను, వివిధవర్గాలను , ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. స్వరాష్ట్ర సాధన తర్వాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి 50 కోట్ల నిధులను కేటాయించడం తోపాటు సంక్షేమానికిఎంతగానో కృషి చేసిందని, అల్లం నారాయణ మీడియా అకాడమీ చైర్మన్ గా జర్నలిస్టులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో టీజేఎఫ్ ప్రస్తుతం తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాస్కరాచారి, ఆనంద్ రావు,బొమ్మ గోపి, షబ్బీర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

**సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలన**


**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గ పరిధిలోని ములకలపల్లి మండలంలో ఆదివారం పర్యటించారు. ఈ క్రమంలో తాళ్లపాయి పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో స్థానిక గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను జారె ప్రారంభించారు. అనంతరం జారె మాట్లాడుతూ యువత శారీరకంగ మానసికంగా దృఢంగా తయారవ్వాలంటే క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు క్రీడల ద్వారా స్నేహబంధాలు క్రమశిక్షణ పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటోందని గ్రామీణ స్థాయిలో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్‌లు కీలకం అని తెలిపుతూ నిర్వాహకులను అభినందించారు. అదేవిధంగా గ్రామీణ యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా ఆటలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, గ్రామీణ స్థాయి యువతీయువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో ప్రభుత్వం నుంచి ఎల్లపుడు ప్రోత్సాహం అందిస్తామన్నారు. గ్యాంగ్ వార్ సభ్యులు సామజిక సేవాకార్యక్రమాలను చేపట్టి మండల ప్రజలను చ్కైతన్యవంతులుగా తయారు చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్



లైటింగ్ రోడ్ డివైడిరగ్ పనులతోపాటు పలు గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పర్యటనలో భాగంగా చౌటిగూడెం గ్రామంలో వైభవంగా జరుగుతున్న అంకమ్మ అమ్మవారి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీకే రామవరం గ్రామంలో విధ్యుత్ షాక్ తో అకాల మరణం చెందిన కోర్స అరవింద్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ పరంగా సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మాజీ సర్పంచులు కారం సుధీర్ కుమార్, సున్నం సుధాకర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సుమిత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడిమే వంశీ, శనగపాటి, కోండ్రు సుందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వనువులమ్మ తల్లిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా (అనపర్తి):**

అనపర్తి మండలం పొలమూరు గ్రామ దేవత వనువులమ్మ తల్లి జాతర, తీర్థ మహోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వనువులమ్మ తీర్థ మహోత్సవ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, సత్తి వెంకటరెడ్డి (బ్రదర్స్), సత్తి ముసలా రెడ్డి, నల్లమిల్లి దేవి రెడ్డి,కె యస్ ఎన్ రెడ్డి,అయ్యప్ప రైస్ మిల్ వెంకట రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అ'పూర్వ' సమ్మేళనం వెల్లివిరిసిన ఆనందం

**తెలుగు వెలుగు మే 25**



ఘనంగా పర్వేద 2005-2006 టెన్త్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంవిద్యార్థుల ఉన్నతే గురువులకు ఆనందం. పూర్వ విద్యార్థులకు సూచించిన ఆనాటి ఉపాధ్యాయులు..జడ్.పి.హెచ్.ఎస్ పర్వేద హైస్కూల్లో 19 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఎక్కడో పుట్టి..ఎక్కడో పెరిగి చిన్ననాటి నుండి ఒకే విద్య సంస్థలో చదివిన పూర్వ విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత ఆత్మీయ వేదికపై కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షులు , అనిల్ కుమార్ సార్,మోహన్ రావు సార్ రాములు సార్ శ్రీనివాస్ సర్ (హిందీ)సంధ్యా రాణి మేడం గీతాబాయి మేడం సదా లక్ష్మీ మేడం స్మిత మేడం అంజయ్య సార్ సంగారెడ్డి సార్ పాండురంగం సార్ విజయభాస్కర్ సార్ (పి టి)రవేదరెడ్డి సార్వెంకటరెడ్డి సార్ శ్రీరాములు సార్ గోపాల్ సార్వెంకటేశం సార్ విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు

## కూకట్పల్లి చిత్తరమ్మ దేవాలయంలో ఉపనయనం కార్యక్రమం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి చిత్తారమ్మ దేవాలయంలో శ్రీ సోమవంశ సహస్రార్జున క్షత్రియసమాజ్ ఆద్వర్యంలో నిర్వహించిన సామూహిక ముంజ్(జంజం) ఉపనయనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 55 మంది 7 నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు ఉపనయన స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ఉపనయనాన్ని స్వీకరించారు. ఈ కార్య్ర కమంలో కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొని ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు హనుమంత్ రావు, రఘు,మాణిక్ లను అభినందించి ఉపనయనం స్వీకరించిన పిల్లలకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## వనుములమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా(అనపర్తి):**

వనుములమ్మ అమ్మ వారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించుకున్నారు.ఆదివారం ఎంతో ప్రసిద్ధి చెందిన అనపర్తి మండలం పొలమూరు శ్రీ వనుములమ్మ అమ్మవారి జాతర మహోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు పాల్గొని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), సత్తి సత్యనారాయణ రెడ్డి, సత్తి దేవదాన రెడ్డి తదితరులు ఉన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుళ్లకు సన్మానం



**తెలుగు వెలుగు.. (ఎియిర్ గట్ల మండలం) నిజామాబాద్ జిల్లా**

ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ మండల ప్రజలకు సేవలు అందించి బదిలీపై వెళ్తున్న ముగ్గురు కానిస్టేబుల్ గంగాధర్, హరికృష్ణ,రామును ఎస్సై బి రాము తన సిబ్బందితో కలిసి ఆదివారం సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగంలో బదిలీలు సహజమని ఎక్కడ విధులు నిర్వహించిన ప్రజలకు అందుబాటులో ఉండి, సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు ఏర్గట్ల పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయినప్పటి నుండి ఆక్కడే విధులు నిర్వహించిన గంగా ధర్ ను పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి, ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్ సిబ్బంది శ్రీధర్, రఘువీర్,భూమేష్, సుమన్,తదితరులు,పాల్గొన్నారు.

## షాద్ నగర్ కాంగ్రెస్ మైనార్టీ నేత అంజద్ గోరి ఘనంగా కుమారుడి వలిమా వేడుకలు

**హాజరైన పలువురు ప్రముఖులు**

**షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అంజద్ గోరి**



కుమారుడు ఫైజల్ గోరి వివాహ వలిమా వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ ఆరంఘర్ లోని క్వీన్స్ ప్యాలెస్ లో జరిగిన వలీమా వేడుకలకు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి, జర్నలిస్టు కెపి, పోలీసు ఉన్నతాధికారులు ఫజలుర్ రహమాన్, జిలానీ, మదలాపురం ఎంపీటీసీ మరో కుమార్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త అక్రమ్, విద్యావేత్తలు విశ్వనాథ్, స్వామి, మురళీమోహన్ అప్పి, కొత్తపేట ఉస్మాన్, రఫీ, కృష్ణ మహేష్ ప్రజాసేన అధ్యక్షులు ఖాదర్ గోరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాష, కాంగ్రెస్ నాయకులు శ్రావణ్ రెడ్డి, జర్నలిస్టులు మన్సూర్ అలీ ఖాన్, సలీం, ఫెరోజ్, హఫీజ్, షాహిర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున జరిగిన వేడుకలకు ఇంకా హైదరాబాద్, సౌదీ, యుఏఈ ప్రాంతాల నుండి మిత బృందం హాజరయ్యారు.?

# విద్యార్థుల వివరాలు నాకు కావాలి: ట్రంప్

- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ తీవ్ర విమర్శలు - 31% మంది విదేశీయులే, ఆర్థికంగా ప్రయోజనం లేదన్న ట్రంప్
- విదేశీ విద్యార్థుల వివరాలివ్వట్లేదని హార్వర్డ్‌పై ఆరోపణ - ప్రభుత్వ నిర్ణయాన్ని నిలిపివేసిన అమెరికా కోర్టు
- ప్రభుత్వ చర్య రాజ్యాంగ విరుద్ధమన్న హార్వర్డ్




విశ్వవిద్యాలయం వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న విదేశీ విద్యార్థుల విషయంలో తమ ప్రభుత్వం తీసుకున్న వైఖరిని ఆయన గట్టిగా సమర్థించుకున్నారు. హార్వర్డ్‌లో దాదాపు మూడో వంతు మంది విదేశీ విద్యార్థులేనని, వారి వల్ల విశ్వవిద్యాలయానికి ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా, ఆ విద్యార్థులు వస్తున్న కొన్ని దేశాలు అమెరికాకు మిత్రదేశాలు కాకపోవచ్చని కూడా ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశాలపై ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. "హార్వర్డ్‌లో దాదాపు 31 శాతం మంది విద్యార్థులు విదేశీయులేనని, వారి విద్య కోసం ఆయా దేశాలు, కొన్ని సందర్భాల్లో అమెరికాకు ఏమాత్రం స్నేహపూర్వకంగా లేని దేశాలు కూడా ఒక్క పైసా చెల్లించడం లేదని, భవిష్యత్తులో చెల్లించే ఉద్దేశం కూడా వాటికి లేదని హార్వర్డ్ ఎందుకు చెప్పడం లేదు? ఈ విషయం మాకెవరూ చెప్పలేదు!" అని ట్రంప్ ప్రశ్నించారు. విశ్వవిద్యాలయానికి అమెరికా ప్రభుత్వం బిలియన్ల కొద్దీ డాలర్ల నిధులు సమకూరుస్తున్నప్పటికీ, విదేశీ విద్యార్థుల గురించి అడిగిన సమాచారం ఇవ్వడంలో హార్వర్డ్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ట్రంప్ విమర్శించారు. "ఆ విదేశీ విద్యార్థులు ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నాం. ఇది సహేతుకమైన కోరిక, ఎందుకంటే మేము హార్వర్డ్‌కు బిలియన్ల డాలర్లు ఇస్తున్నాం. కానీ హార్వర్డ్ ఆ వివరాలు వెల్లడించడం లేదు. మాకు ఆ విద్యార్థుల పేర్లు, వారు ఏ దేశాలకు చెందినవారో తెలియాలి. హార్వర్డ్ వద్ద 52 మిలియన్ డాలర్లు ఉన్నాయి, వాటిని వాడుకోండి. అంతేగానీ, ఫెడరల్ ప్రభుత్వం మీకు నిధులు మంజూరు చేయాలని అడగడం మానండి!" అంటూ ట్రంప్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కాగా, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుకు హార్వర్డ్‌కు ఉన్న అధికారాన్ని ఉపసంహరించుకోవాలని ట్రంప్ యంత్రాంగం చేసిన ప్రయత్నాన్ని శుక్రవారం ఒక అమెరికా కోర్టు నిలిపివేసింది. విద్యావిధానాలను ట్రంప్ విధానాలకు అనుగుణంగా మార్చాలన్న వైట్‌హౌస్ ప్రయత్నాలకు ఇది అడ్డంకిగా మారింది

# సత్య నాదెళ్ల స్పీచ్‌కు అంతరాయం కలిగించాడని మైక్రోసాఫ్ట్ ఉద్యోగిపై వేటు

- సత్య నాదెళ్ల ప్రసంగానికి అడ్డుపడ్డ ఉద్యోగిని తొలగించిన మైక్రోసాఫ్ట్- బిల్డ్ 2025 సదస్సులో "ఫ్రీ పాలస్తీనా" అంటూ నినాదాలు
- ఇజ్రాయెల్ సైన్యానికి అజూర్ సేవలపై ఉద్యోగి తీవ్ర నిరసన - పాలస్తీనియన్ల మృతికి మైక్రోసాఫ్ట్ కారణమని ఉద్యోగి ఆరోపణ
- మైక్రోసాఫ్ట్ సదస్సులో పలుమార్లు నిరసనల వెల్లువ - అంతర్గతంగానూ కొనసాగుతున్న అసమ్మతి


టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్, తమ సీఈఓ సత్య నాదెళ్ల ప్రసంగానికి అంతరాయం కలిగించిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను ఉద్యోగం నుంచి తొలగించింది. ఇజ్రాయెల్ సైన్యంతో కంపెనీకి ఉన్న భాగస్వామ్యాన్ని నిరసిస్తూ ఆ ఉద్యోగి ఈ చర్యకు పాల్పడ్డారు. గాజాలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో, పాలస్తీనియన్లకు జరుగుతున్న హానిలో మైక్రోసాఫ్ట్ అజూర్ క్లౌడ్ సేవల ద్వారా పాలుపంచుకుంటోందని ఆయన ఆరోపించారు. సియాటెల్ కన్వెన్షన్ సెంటర్‌లో సత్య నాదెళ్ల ముఖ్య ఉపన్యాసం ఇస్తుండగా, ప్రేక్షకుల మధ్య నుంచి జో లోపెజ్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అకస్మాత్తుగా లేచి నిలబడ్డారు. "ఫ్రీ పాలస్తీనా" అంటూ గట్టిగా నినాదాలు చేశారు. "పాలస్తీనియన్లను మైక్రోసాఫ్ట్ ఎలా హత్య చేస్తుందో చూపించగలరా? ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు అజూర్ ఎలా ఆజ్యం పోస్తుందో వివరించగలరా?" అంటూ నాదెళ్లను సూటిగా ప్రశ్నించారు. తక్షణమే రంగంలోకి దిగిన భద్రతా సిబ్బంది లోపెజ్‌ను సభా ప్రాంగణం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో కూడా, "ఒక మైక్రోసాఫ్ట్ ఉద్యోగిగా, ఈ మారణహోమంలో పాలుపంచుకోవడానికి నేను సిద్ధంగా లేను" అని ఆయన అరవడం గమనార్హం. ఈ ఘటన అనంతరం, లోపెజ్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తున్నట్లు కంపెనీ నుంచి లేఖ అందినట్లు "నో అజూర్ ఫర్ అపార్థెడ్" అనే హక్కుల పరిరక్షణ సంస్థ వెల్లడించింది. నిరసన అనంతరం, లోపెజ్ తన తోటి మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు ఒక సామూహిక ఈ-మెయిల్ పంపారు. గాజాలో అజూర్ క్లౌడ్ సేవల వినియోగంపై కంపెనీ చేస్తున్న వాదనలను ఆయన ఈ మెయిల్‌లో తీవ్రంగా ఖండించారు. "గాజాలో పౌరులను లక్ష్యంగా చేసుకోవడానికి లేదా వారికి హాని కలిగించడానికి అజూర్ సాంకేతికతను ఉపయోగిస్తున్నారనే మా ఆరోపణలను యాజమాన్యం తోసిపుచ్చుతోంది. కానీ, వాస్తవాలు తెలిసిన మాకు ఇది పచ్చి అబద్ధమని తెలుసు. చట్టవిరుద్ధమైన సామూహిక నిఘా ద్వారా సేకరించిన డేటాతో సహా, క్లౌడ్‌లో నిల్వ చేసిన ప్రతి బైట్ డేటా నగరాలను నేలమట్టం చేయడానికి, పాలస్తీనియన్ల నిర్మూలనకు ఉపయోగపడుతోంది," అని ఆయన తన ఈ-మెయిల్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగిన బిల్డ్ 2025 సదస్సులో ఇటువంటి నిరసనలు పలుమార్లు చోటుచేసుకున్నాయి. కనీసం మూడు ఎగ్జిక్యూటివ్ సెషన్లకు అంతరాయం కలగగా, ఒక లైవ్‌స్ట్రీమ్ ఆడియోను కూడా కొద్దిసేపు నిలిపివేయాల్సి వచ్చింది. సదస్సు ప్రాంగణం వెలుపల కూడా పాలస్తీనాకు మద్దతుగా ప్రదర్శనలు జరిగాయి. మే 20న, మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్ జే పారిఖ్ ప్రసంగాన్ని ఒక పాలస్తీనియన్




టెక్ వర్కర్ అడ్డుకుని, "జే! నా ప్రజలు తీవ్ర వేదన అనుభవిస్తున్నారు" అని వాపోయారు. ఇజ్రాయెల్ సైన్యానికి తాము ఏఐ సేవలు అందిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ గత వారం అంగీకరిం చినప్పటికీ, తమ అజూర్ క్లౌడ్ లేదా ఏఐ టూల్స్ గాజాలో పౌరులను లక్ష్యంగా చేసుకోవడానికి ఉపయోగపడలేదని పేర్కొంది. అయినప్పటికీ, కంపెనీలో అంతర్గత అసమ్మతి కొనసాగుతూనే ఉంది. 'పాలస్తీనా', 'గాజా' వంటి పదాలున్న అంతర్గత ఈ-మెయిళ్లను కంపెనీ బ్లాక్ చేస్తోందని కొందరు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఇజ్రాయెల్‌తో సంబం ధాలపై నిరసన తెలిపిన ఉద్యోగులను గతంలో కూడా మైక్రోసాఫ్ట్ తొలగించిన ఘటనలు ఉన్నాయి.

# 19: కరోనా కేసులు పెరుగుతున్నాయ్

## జర జాగ్రత్త..! రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్



కరోనా రీ ఎంట్రీ మళ్లీ కలకలం రేపుతోంది. కొత్త రూపంలో పంజా విసురుతోంది. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులే అందుకు నిదర్శనం. పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టణాల్లోనే కరోనా కేసులు నమోదు అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రెండు కొత్త వేరియంట్లలో కరోనా ప్రభావం చూపిస్తున్నట్లు ఇండియన్ జీనోమిక్స్ కన్సార్టియం నిపుణులు గుర్తించారు. NB.1.8.1, LF.7 అనే కరోనా వేరియంట్స్ ను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే.. జేఎన్.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయి.. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీలో కేసులు పెరుగుతున్న దృష్ట్యా.. అప్రమత్తంగా ఉండాలని.. అన్ని సౌకర్యాలతో ఆస్పత్రులను సిద్ధం చేసుకోవాలంటూ అధికారులు సూచనలు జారీ చేశారు. దేశంలోనే అత్యధికంగా కేరళలో కరోనా ఇన్‌ఫెక్షన్లు వెలుగులోకి వస్తున్నాయి. కేరళలో 200మందికి పైగా కరోనా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. దాంతో.. ఆస్పత్రుల్లో మాస్కులు తప్పనిసరి చేసింది కేరళ ప్రభుత్వం.. మహా రాష్ట్రలోనూ కరోనా కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఒక్క ముంబైలోనే ఈ నెలలో 95 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కర్నాటకలో 35 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఢిల్లీలో 24 గంటల్లో 23 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండగా.. నోయిడాలో తొలి కరోనా కేసు రికార్డ్ అయింది. గాజియాబాద్‌లో ఇప్పటికే 4 కేసులు నమోదు అయ్యాయి. తమిళనాడులో సైతం కేసులు పెరుగుతున్నాయి.. దీంతో ఆయా ప్రభుత్వాలు ఇప్పటికే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. భారతదేశంలో రెండు కొత్త COVID-19 వేరియంట్లు - NB.1.8.1, LF.7 - కనుగొనబడ్డాయని.. ఇప్పటివరకు దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు అధికార వర్గాలు తెలిపాయి.. కనీసం 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో కేసులు వెలుగు చూశాయి. ఇదిలాఉంటే.. కోవిడ్ సంబంధిత లక్షణాలతో ఇప్పటివరకు ఐదుగురు మరణించినట్లు పేర్కొంటున్నారు. దీనిపై అధికార సమాచారం రావాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ కరోనా కలవరం మొదలైంది. తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదైంది. విశాఖలో 2 కరోనా కేసులు, కడపలో రెండు కేసులు నమోదవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అలెర్ట్ అయిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.. విశాఖ జీజీహెచ్‌లో కరోనా ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు.

**ష్ట్రాలకు కేంద్రం అలర్ట్..**

ఇక.. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలెర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు కేవలం స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. బాధితుల్లో ఎక్కువ మంది ఇంట్లోనే చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. భయపడాల్సిన అవసరం లేదని సూచించింది.

# గోదా రంగనాయక స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

### బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్



ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాల యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలపై స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ సహకారాలు అందిం చటానికి ముందు ఉంటానని అన్నారు. ఆనంతరం ఆలయ అర్చకులు కేశవచారి గారు రవీందర్ యాదవ్ గారికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. వారి వెంట మాజీ జడ్పీ వైస్ చైర్మన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, స్థానిక నాయకులు బుగ్గకృష్ణ, రాము, బాలరాజ్, శ్రీను, గురు, నరేష్, అశోక్, నవీన్, కిరణ్ తదితరులు ఉన్నారు..

# రక్తదానం చేద్దాం ప్రాణదాతలుగా నిలుపుదాం

### 4కే ఫిట్నెస్ క్లబ్ నిర్వాహకులు ఆషన్నగారి మధుకర్ రెడ్డి



రక్తం కొరత కారణంగా ఎన్నో అమూల్యమైన ప్రాణాలు అర్ధాంతరంగా నశిస్తున్న పరిస్థితి చూస్తుంటే మనసు కలిచివేస్తోంది. అద్దం కొడతతో కీళక సమయాల్లో రక్తం అందక ఎందరో రోగులు బాధపడుతున్నారు. అలాంటి విషాద ఘటనలకు చెక్ పెట్టేందుకు, శాద్నగర్‌లోని 4కే ఫిట్నెస్ నిర్వాహకుడు మధుకర్ రెడ్డి ముందుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి ఆధ్వర్యంలో, మెగా రక్తదాన శిబిరాన్ని షాద్ నగర్ లో లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువత, ఫిట్నెస్ ప్రియులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా మనం ఒక ప్రాణాన్ని కాపాడగలుగుతాం. ప్రతి వ్యక్తి ఏడాదిలో కనీసం ఒక్కసారి రక్తం దానం చేయగలిగితే, రాష్ట్రంలో రక్త కొరత సమస్యకి స్థిర పరిష్కారం లభించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని చూసి పలువురు యువత ప్రేరణ పొందారని, 4కే ఫిట్నెస్ వంటి ఫిట్‌నెస్ సెంటర్లు ఇటువంటి సామాజిక బాధ్యత గల కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని యువ నేత లక్ష్మణ్ కుమార్ ప్రశంసించారు. మంచి ఆరోగ్యం కంటే గొప్ప సేవ ప్రాణదానం లేదు. రక్తదానం చేసేందుకు ముందుకొచ్చిన ప్రతి ఒక్కరూ నిజమైన హీరోలే, అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన యూనిట్లు తలసీమియా, రోడ్డు ప్రమాద బాధితులు, అత్యవసర శస్త్రచికిత్సలలో ఉన్న రోగులకు అందించనున్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనవారు రఘువీర్ రెడ్డి ముక్తేశ్వర వంశీ గౌడ్ వేణు గోపాల్ కోట భరత్ హాజిపల్లి నవీన్ కుర్వగడ్డ భాను మదుసుదన్ రేడ్డి ఉదయ్ గని సాయి అజ్మీర్ రఫీక్ సాత్విక్ సురేష్ చరణ్ కృష్ణ మోహన్ సతీష్ తదితరులు పాల్గొనారు..

# ఎట్టకేలకు విడుదలైన "పూలే" చిత్రం

### ప్రసాద్ ఫిలిం ల్యాబ్ లో సినిమాను వీక్షించిన మంత్రి పొన్నం

### ప్రభాకర్,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు



సామాజిక సంస్కర్త మరియు రచయిత, మహాత్మా జ్యోతిరావు పూలే మరియు అతని భార్య మరియు సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే ఆధారంగా రూపొందించబడిన బాలీవుడ్ బయోపిక్ పూలే, అనేక వివాదాల తర్వాత ఎట్టకేలకు ఈరోజు విడుదలైంది. ఈ చిత్రంలో ప్రతీక్ గాంధీ మరియు పత్రలేఖ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు కేశవ రావు, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,ఆది శ్రీనివాస్,కాలేరు వెంకటేష్,ప్రకాష్ గౌడ్, బీసీ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు..

# దత్తత తీసుకొని దరిద్రం పట్టించావ్

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌పై షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ధ్వజం**

**హై టెన్షన్ వైర్ల సమస్య తీర్చినందుకు ఆరో వార్డులో సంతోషంతో కదం తొక్కిన ప్రజలు**

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు అడుగడుగునా పూల వర్షం.. నీరాజనాలు**





కొత్తూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యేకు ప్రజల భారీ సత్కార సభ సన్మాన సభలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితర బి ఆర్ ఎస్ నాయకుల తీరుపై విమర్శలు కొత్తూరును దత్తత పేరుతో దగా చేసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ దరిద్రం పట్టించాడని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పరోక్షంగా సదరు నేత గత పాలనపై ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలో పట్టణ మున్సిపల్ అధ్యక్షులు జె సుదర్శన్ గౌడ్ నేతృత్వంలో ఆరవ వార్డులో స్థానిక మాజీ కౌన్సిలర్ హేమ దేవేందర్ ఆధ్వర్యంలో హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్య తీర్చినందుకుగాను ఎమ్మెల్యేకు కాలనీవాసులు భారీ నీరాజనాలు స్వాగత సత్కారాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హై టెన్షన్ విద్యుత్ టవర్ వద్ద ప్రత్యేక పూజలు స్థానికులతో కలిసి చేశారు. అనంతరం ఆరో వార్డులో పాదయాత్రగా స్థానికులు ఎమ్మెల్యే శంకర్ పై పూల వర్షం కురిపించారు. వార్డులో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన పూజా కార్యక్రమాలు చేసిన అనంతరం ప్రజలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన సత్కార సభలో ఎమ్మెల్యే శంకర్ ప్రసంగించారు. కొత్తూరును దత్తత పేరుతో దరిద్రం పట్టించారని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తిరుపట్ల విమర్శలు గుప్పించారు. గత పదేళ్లుగా హై టెన్షన్ విద్యుత్ వైర్ల సమస్యను పట్టించుకోలేదని ఎంతోమంది ఈ వైర్లను తాకి చనిపోయారని ఎమ్మెల్యే విచారం వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు బిఆర్ఎస్ నాయకులను నమ్మరని ఆనాటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను ఎన్నికల్లో తీసుకొచ్చి ఇక్కడ హామీలు కూడా గుప్పించారని అయినా ఇలాంటి సమస్య తీరలేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. తను ఎమ్మెల్యే అయ్యాక విద్యుత్ అధికారులను మందలించి మరి పనులు చేయించానని అన్నారు. చేసిన పనులను తాము చేసినట్టుగా చెప్పుకుంటున్న ఫోటోలకు ఫోజులిచ్చే బిఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు. ప్యాపారస్ పోర్ట్ గంపగుత్తగా తీసుకొని వాట్సప్, మీడియాలలో దిక్కుమాలిన ప్రచారాలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాయితీగా చాయ్ డబ్బాల వద్ద పేద ప్రజలు కూర్చుని ప్రాంతాల్లో వచ్చి విచారిస్తే ఎవరు ఏ పని చేస్తున్నారో అర్థం అవుతుందని ఎవరు మంచి వాళ్ళు ఎవరు చెడ్డవాళ్ళు అర్థమవు తుందని అన్నారు. నేను ఎవరికి అదరను బెదరనని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. నీతి నిజాయితీ న్యాయం ధర్మం నా అస్త్రాలని నేను ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. కొత్తూరులో అభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ నాయకులు ఎలాంటి విమర్శలు చేసినా రాజకీయాలకు అతీతంగా ఏదో చూసి చూడనట్లు ఇన్నాళ్లు తాను వివరించానని ఇకపై అలా ఉండదని తాను కూడా రాజకీయంగానే గట్టి సమాధానం చెబుతానని స్థానిక నాయకులకు హెచ్చరించారు. చైర్మన్గా చలామణి అయ్యే వ్యక్తి పరిశ్రమల్లో ఓ స్టిల్ కంపెనీలో మామూలు వసూలు చేసుకునిపబ్బం గడుపుతున్నాడని తనకు అన్ని విషయాలు తెలుసని ఇక ఆటలు కొనసాగనివ్వనని సదరు నాయకుడికి హెచ్చరించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వాడే తన దృష్టిలో నాయకుడని అలాంటి నాయకులు ప్రతిపక్షంలో ఎవరూ లేరని ఎమ్మెల్యే అన్నారు. జూన్ లో ఆరు ప్లై ఓవర్ల నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. కొత్తూరు మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు అడ్డం తగులుతూ ప్రతిపక్ష నాయకులు కొందరు రాజకీయం చేస్తున్నారని తాను కూడా ఇలాంటి ముందడుగు వేయాలో తెలుసని ఇకపై అదే జరుగుతుందని హెచ్చరించారు. ప్యాపరస్ పోర్టులో కూర్చుని ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదని ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలు ఏమనుకుంటున్నారో వినాలని ఎమ్మెల్యే సూచించారు. కొందరు సన్నాసులు వాట్సప్ లలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాస్తవాలు ప్రజల్లోకి వచ్చి విచారిస్తే తెలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

**కొత్తూరును భ్రష్టు పట్టించారు - సుదర్శన్ గౌడ్**

గత బిఆర్ఎస్ పదేళ్ పాలనలో కొత్తూరు మండలాన్ని భ్రష్టు పట్టించారని అస్తమానం రాజకీయాలు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని పట్టణ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె సుదర్శన్ గౌడ్ విమర్శించారు. సభలో మాట్లాడుతూ.. కొత్తూరులో బస్టాండ్ ప్రాంగణం నిర్మించుదామని తలచితే "ఓ బుట్టాచోర్" టేపు తీసుకొని వచ్చి కొలతలు చేస్తాడని అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటాడని ఆ బుట్టా చోర్ కు తగిన బుద్ధి చెప్పాలంటూ సుదర్శన్ మండిపడ్డారు. అభివృద్ధి చేయరు కానీ రాజకీయం మాత్రం చేస్తారని తమ ప్రభుత్వం చేసిన పనులు కూడా వాళ్ళ ప్రభుత్వమే చేసి నట్టు వాట్సప్ లలో మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తారని అన్నారు.

**ఆయనది సైలెంట్ పుల్ల - మాజీ సర్పంచ్ జగన్ విమర్శలు**

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కొత్తూరు గ్రామ అభివృద్ధికి ఏనాడు సహకరించలేదని మండలం అభివృద్ధికి కూడా సహకరించలేదని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకుడు జనిగే జగన్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పై విమర్శల వర్షం కురిపించారు. గతంలో ఎన్నో అభివృద్ధి పనులపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను కలవడం జరిగిందని వినతి పత్రాలు స్వీకరించి "అలాకాదే" అంటూ సైలెంట్ గా పుల్ల పెట్టేవారని జగన్ సంచలన విమర్శలు చేశారు. షాద్ నగర్ ఎమ్మెల్యేగా అంజయ్య యాదవ్ ఉన్నంతకాలం ఆయన ఇద్దరు కుమారులే ఎమ్మెల్యేగా కొనసాగారని ఏమైనా పనులు అడిగితే వారికే చెప్పేవారని వారు ఒకరిపై మరొకరు చెప్పుకునే వారని ఏనాడు తమ పనులు చేయలేదని జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే శంకర్ వచ్చాక ఇప్పుడు కొత్తూరు ప్రగతి పథంలో నడుస్తుందని దీనిని ఎవరు మర్చిపోరని ప్రజలను నాయకులను ఎవరిని అడిగినా వాస్తవాలు చెబుతానని జగన్ ఆగ్రహం వెళ్ళగక్కారు.

**శంకరన్నా..ఊరుకోవద్దు భరతం పట్టాలి - పీర్లగూడెం మహేష్**

మా ఎమ్మెల్యే శంకరన్న చాలా మంచోడు.. అందరినీ ఆదరిస్తాడు మరి ఇంత మంచితనం పనికిరాదన్న ఒక్కసారి కొందరు నాయకుల భరతం పట్టాలి అంటూ కాంగ్రెస్ నాయకుడు పీర్లగూడెం మహేష్ సభలో ఆవేశంగా ఊగిపోయారు. ఇంకా ఎన్ని దినాలు అన్న మాకు ఈ కష్టాలు.. ప్రభుత్వం మనదే అధికారం మనదే రాజకీయం మనదే చిల్లర మాటలు మాట్లాడు తుంటే ఎందుకు ఊరుకోవాలి ? ఒక్కసారి తొక్కితే పాతాళానికి పోవాలి అంటూ పీర్లగూడెం మహేష్ ఆగ్రహంగా మాట్లాడారు. మహేష్ ప్రసంగానికి స్థానికులు చప్పట్లు కొట్టారు. మరి మంచితనం ఈ సమాజ ంలో నష్టం చేస్తుందని ఒకసారి కాంగ్రెస్ పార్టీ ప్రయోజనం కోసం చిల్లరగా వ్యవహరిస్తున్న వారి భరతం పట్టాలని ఎమ్మెల్యేను సభలో కోరారు. గత ప్రభుత్వంలో ఎవరిని ఎన్ని ఇబ్బందులు పెట్టారు.. అభివృద్ధి విషయంలో ఎలా అడ్డుకున్నారు అని తెలిసి నిశ్శబ్దంగా కూల్చడం కూడా మంచిది కాదని తగిన సమయంలో బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పకపోతే బాగుండదని స్థానిక ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారని మహేష్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పబ్లిక్ లీడర్ అంటే మా శంకరన్న అని ఆయన మంచితనమే అవతలి వ్యక్తులను కాపాడుత ందని ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ,కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్,మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, జంగ నరసింహ,కౌన్సిలర్స్ ఏమో దేవేందర్ ముదిరాజ్, కమ్మరి జయమ్మ జనార్దన్ చారి,మాజీ సర్పంచులు జగన్,అంబటి ప్రభాకర్,కొమ్ము కృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థ రెడ్డి, ఇందూరి శ్రీనివాస్, షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ ఎంపీటిసి కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,యువ నాయకుడు నవీన్ చారి, పీర్లగూడెం మహేష్ గౌడ్, బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

**ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి**

**లింగారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన**

ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాల మంజూరుతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోసిడింగులను అందజేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి అర్జున్. వట్టెల మాధవి, ఎర్రోళ్ల సునీత, రంగంపల్లి సురేష్ గౌడ్, హరికృష్ణ యాదవ్, కొనింటి సాయికుమార్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు. రంగంపల్లి రమేష్ గౌడ్, మాజీ డిప్యూటీ సర్పంచ్ వట్టెల మల్లేష్ యాదవ్, ఎర్రోళ్ల అశోక్, గోదా రమేష్ యాదవ్, చీపిరి గణేష్ యాదవ్, రంగంపల్లి శ్రీధర్ గౌడ్, మంగలి మల్లేష్ శంకరయ్య యాదవ్, కమ్మరి రవి చారి, రంగంపల్లి మల్లేష్ గౌడ్ మంగలి మహదేవ్, కటిక గణేష్, సిద్ధి రవితేజ. సిద్ది శ్రీధర్, గ్రామ పెద్దలు



పాపయ్య గారి ప్రతాపరెడ్డి, దాదిమియా. మంగలి రామచంద్రయ్య ,బస్తాపురం అంజయ్య, గోదా యాదయ్య, ఎర్రోళ్ల లక్ష్మయ్య, డీలర్ బుచ్చయ్య, బక్కని శీను, బి. నర్సింలు, మద్దూరి రాజు తదితరులు పాల్గొన్నారు..

## "డ్రోన్ వారియర్స్ నుంచి బీ ఫ్రెండ్స్ వరకు మన్ కీ బాత్ కార్యక్రమానికి ప్రజల ప్రశంసలు"



మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న అందే బాబయ్య..ఈరోజు మంకి బాత్ కార్యక్రమాన్ని షాద్ నగర్ పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ గారి ఆధ్వర్యంలో వారి నివాసంలో బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య,మురళి కుర్మయ్య ప్రశాంత్ జమ్ముల నర్సింహ మనోహర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ మోడీ గారి మాటలు మనకు మార్గదర్శకం. ఈరోజు ఆయన మాట్లాడిన ప్రతి అంశం మన భవిష్యత్తుకు పునాది వేసేలా ఉంది. ముఖ్యంగా స్వచ్ఛతపై ఐటిబిపి సైనికులు ఎవరెస్టు శిఖరాల వద్ద చేసిన శ్రమ,షుగర్ బోర్డు ద్వారా పిల్లల్లో ఆరోగ్యంపై అవగాహన పెంచడం,తేనెటీగల సంరక్షణలో పుణెలో బీ ఫ్రెండ్స్ టీమ్ చేసిన విప్లవాత్మక కృషి,మరియు పేపర్ రీసైక్లింగ్‌లో స్టార్టప్‌ల అభివృద్ధి అన్ని దిశల్లో ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్నాయి" అని చెప్పారు. మోడీ గారు అన్నట్లు %-% 'తేనె లో తీపి మాత్రమే కాదు,భారత రైతన్న ఆశలు, ఆత్మనిర్భరత రుచి ఉంది.' ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మాతృభూమి పట్ల ప్రేమ పెరుగుతుంది. ప్రతి ఒక్కరికి దేశ భవిష్యత్తులో భాగస్వామ్యం అనే భావన మిగులుతుంది" అన్నారు.

# పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం**

**వెలిజర్లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన**

**వెలిజర్ల కాంగ్రెస్ పార్టీ నేతలు**



పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని వెలిజర్ల కాంగ్రెస్ నేతలు అన్నారు. ఆదివారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని వెలి జర్ల గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలిపారు, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది అన్నారు. పేదల అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారుగతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు,అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. పేదలకు అండగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వాడ్యాల నర్సింహ్మా రెడ్డి, అనిమి చిన్న శివరాజ్ గౌడ్, జాంగారిరవి, కటికెల మంగమ్మ తిరుపతి యాదవ్, పాత్లవత్ లక్ష్మిరఘు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు వాడ్యాల శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, అనిమి గణేష్ గౌడ్, చాకలి కృష్ణ, కటికెల తిరుపతి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ డైరక్టర్ జాంగారి నర్సింహులు, మందాడి ముకుంద గౌడ్, తుప్పారీ శేఖర్, మట్ట వెంకటేష్ గౌడ్,జనుముల యాదయ్య, కావాలి యాదయ్య, దామర్లపల్లి యాదయ్య,దిర్సనం వెంకటేష్, కొత్త రాఘవేందర్ , వట్టేల మహేష్ యాదవ్,అన్వర్,యాదయ్య, మంగలి ప్రవీణ్,పత్లవత్ రవి, దిర్షణం సాయి, జాంగారి శ్రీకాంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలందరూ ఏకతటి పైకి రావాలి

**బీసీసేన ఫరుక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ**

**కాశిరెడ్డి గూడలో నూతన గ్రామ కమిటీల ఏర్పాటు**



ప్రస్తుతం తరుణంలో బీసీలందరూ ఏకధాటిపైకి రావలసిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందని బీసీసేన ఫరుక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ పిలుపునిచ్చారు. ఫరూక్ నగర్ మండలం కాశిరెడ్డి గూడెం గ్రామంలో నూతన కమిటీలను ఆదివారం జరిగిన సమావేశంలో నియమించారు. మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదేవిధంగా ఫరూక్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ ఆధ్వర్యంలో పురుషులకు కమిటీనీ సైతం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి జలజ మాట్లాడుతూ బీసీ లందరూ ఏకతాటిపైకి రావాలని ప్రతి గ్రామ గ్రామాన ప్రతిరోజు తిరుగుతూ అందర్నీ ఏకం చేస్తానని వివరించారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని మహిళలని కాబోయే ఎలక్షన్లో సర్పంచులు గాని జెడ్పిటిసిలు గాని ఎంపిటిసిలు గాని ఇంకా పెద్ద పదవులు రావాలని ప్రతి ఒక్కరూ మహిళలు ఏకతాటిపైకి వచ్చి ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మేము తిరుగుతున్న బీసీ సేన కమిటీలు ఇంకా ముందుకు తీసుకువస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప ఫరూక్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింహులు ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి హాజరయ్యారు.

**మహిళా కమిటీ అధ్యక్షురాలిగా కూచూరి అనురాధ**

మహిళా కమిటీ అధ్యక్షురాలుగా కూచూరి అనురాధ ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు అదేవిధంగాఉపాధ్యక్షురాలు కూచూరి నర్సమ్మ, ప్రధాన కార్యదర్శి గోవా అలవేలు, కార్యదర్శి చాకలి చిట్టి, సహాయ కార్యదర్శి చాటి చిట్టి,

**బీసీ సేన కమిటీ అధ్యక్షులుగా బోయ శేఖర్**

ఉపాధ్యక్షులుగా మంగలి తరుణ్ ప్రధాన కార్యదర్శి బూత శివ ముదిరాజ్ కార్యదర్శి కురువ శివ కోశాధికారి నందరాజు గౌడ్ సలహాదారులు కూతురి కృష్ణయ్య గౌడ్ సలహాదారులు ఎల్ రామలింగం ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పురుషులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
సోమవారం 26-5-2025


# మిస్ వరల్డ్ పోటీ వేశ్యల్లా చూస్తున్నారు : మిస్ ఇంగ్లాండ్




భాగ్యనగరం హైదరాబాద్‌లో జరుగుతున్న 74వ ప్రపంచ అందాల సుందరుల(మిస్ వరల్డ్) పోటీలు కొనసాగుతున్నాయి. అంగ రంగ వైభవంగా సాగుతున్న ఈ పోటీల్లో పలు దేశాలకు చెందిన అందాల ముద్దుగుమ్మలు సందడి చేస్తున్నారు. ఇప్పటికే గత 15 రోజులుగా ఈ పోటీలకు వచ్చిన సుందరాంగులు వివిధ ప్రాంతాల్లో తిరుగుతూ.. ఆహూతులకు ఆనందాన్ని పంచుతున్నారు. అదేసమయంలో పోటీని కూడా రసరమ్యం చేస్తున్నారు. ఇక, తెలంగాణ ప్రభుత్వం కూడా.. ఈ పోటీలకు ప్రత్యేక భద్రతను కల్పించింది. ప్రతిష్టాత్మకంగా కూడా తీసుకుంది.ఇలా సాగుతున్న ఈ పోటీల్లో అనూహ్యమైన ఆరోపణలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. బ్రిటన్‌కు చెందిన 24 ఏళ్ల వయసున్నమిస్ ఇంగ్లాండ్‌మిల్లా మాగీ.. సంచలన ఆరోపణలు చేసింది. తాజాగా మరో వారంలో ఫైనల్ పోటీ ఉందనగా ఆమె అనూహ్యంగా ఈ పోటీ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించింది. అంతేకాదు.. వెంటనే తాను పోటీకి దూరంగా ఉంటున్నట్టు అధికారికంగా కూడా వెల్లడిoచింది. సరే.. దీని వెనుక కారణాలు ఏమైనా ఉన్నాయేమోనని అందరూ అనుకున్నారు. కానీ, ఆమె తాజాగా కీలక ఆరోపణలు చేస్తూ.. అందుకే నేను పోటీ నుంచి తప్పుకొన్నానని వెల్లడించడం సంచలనంగా మారింది.ఇంగ్లండ్ సుందరి మిల్లా చెప్పి కారణాలు ఇవీ..ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనే వారిని ఉదయం నుంచి రాత్రి వరకు మేకప్‌తోనే ఉండమని ఒత్తిడి చేస్తున్నారు.కనీసం బ్రేక్ ఫాస్ట్ చేసే సమయంలో కూడా మేకప్ తీసేందుకు ఒప్పుకోవడం లేదు.కొన్ని సందర్భాల్లోనైట్ జిడ్రెస్సులతోనే ఉండాల్సి వస్తోంది. సాయంత్రం నిర్వహించే కార్యక్ర మాల్లో మేల్ స్పాన్సర్ల తోరాసుకుని.. పూసుకుని కూర్చోమం టున్నారు .గ్రాండ్ అతిథులను ముద్దు చేయమని, అలరించమని ఒత్తిడి చేస్తున్నారు .ఒకరకంగా వేశ్యలుగా చూస్తున్నారు. ఇది సరికాదు. గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదు.అని.. మిల్లా మాగీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వివాదం తీవ్రస్థాయికి చేరుకునే పరిస్థితి ఏర్పడింది. నిజానికి ప్రపంచ సుందరుల కాంటెస్ట్‌లో ఇప్పటి వరకు ఇలాంటి వివాదాలు ఉన్నా.. తెరచాటుకే పరిమితమయ్యాయి. కానీ, తొలిసారి బహిరంగంగా ఆమె చేసిన వ్యాఖ్యలపై అంతర్జాతీయ సమాజం.. ముఖ్యంగా మహిళా సమాజం స్పందించే తీరును బట్టి పోటీలు ఆధారపడి ఉంటాయని అంటున్నారు. ఏ చిన్న తేడా వచ్చినా.. పోటీలు రద్దయినా ఆశ్చర్యం లేదని అంతర్జాతీయ నిపుణులు చెబుతున్నారు.

# ఫలించిన దర్యాప్తు బృందం ప్రయత్నాలు




**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామంచోటు చేసుకుంది. రెడ్ కార్నర్ నోటీసు అమలు ప్రక్రియను అమెరికా ప్రభుత్వం ప్రారంభించింది. ప్రభాకర్ రావు ను అమెరికా నుంచి డిపోర్ట్ చేసేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఆయనను అమెరికా నుంచి భారత్‌కు పంపించేందుకు యూఎస్ హెూం ల్యాండ్ సెక్యూరిటీ ఏజెన్సీ చర్యలు చేపట్టింది. దర్యాప్తు బృందం ప్రయత్నాలు ఫలించాయి. ప్రభాకర్ రావు తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని భారత్ తిరిగి పంపొద్దని పిటీషన్ వేశారు. దీనిపై స్పందించిన దర్యాప్తు బృందం.. ప్రభాకర్ రావును రాజకీయ శరణార్థిగా గుర్తించకుండా ఫోన్ ట్యాపింగ్ అక్రమాలను నివేదిక రూపంలో పంపింది. కాగా ఇప్పటికే ప్రభాకర్ రావుకు నాంపల్లి కోర్టు జూన్ 20వ తేదీ లోపు హాజరుకావాలని.. లేకుంటే ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తామని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

**జూన్ 20వ తేదీ వరకు గడువు..**

కాగా ఈ కేసులో కీలక నిందితుడైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు ప్రొక్లెయిమ్డ్ అఫెండర్ (ప్రకటిత నేరస్థుడు) నోటీసులు జారీ అయ్యాయి. ప్రభాకర్‌రావు పోలీసు విచారణకు హాజరుకానందున ఆయనను ప్రకటిత నేరస్థుడిగా ప్రకటించాలని కోరుతూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌ను నాంపల్లి కోర్టు అనుమతించింది. అయితే, ప్రభాకర్‌రావు తరఫు న్యాయవాది అభ్యర్థన మేరకు న్యాయస్థానం జూన్ 20వ తేదీ వరకు గడువు ఇచ్చింది. జూన్ 20లోగా ప్రభాకర్‌రావు దర్యాప్తు అధికారి ముందు హాజరు కాని పక్షంలో ఆయనను ప్రకటిత నేరస్థుడిగా ప్రకటిస్తామని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు తారామతిలోని ప్రభాకర్ రావు ఇంటికి వెళ్లిన సిట్ అధికారులు.. అక్కడి గోడకు నోటీసు అంటించారు.

**గడువులోగా విచారణకు హాజరు కాకపోతే..**

గడువులోగా ప్రభాకర్ రావు విచారణకు హాజరు కాకపోతే.. ప్రకటిత నేరస్థుడిగా గుర్తించి ప్రభాకర్‌రావుకు చెందిన స్థిర, చర ఆస్తులను దర్యాప్తు అధికారులు సీజ్ చేసే అవకాశం ఉంది. కాగా, ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ప్రభాకర్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఇప్పటికే తోసిపుచ్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావును అమెరికా నుంచి రప్పించడం కోసం దర్యాప్తు అధికారులు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసులు కూడా జారీ చేయించారు. ప్రభాకర్‌రావు తప్పనిసరిగా విచారణకు హాజరు కావాల్సిందేనని లేకపోతే ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసు ద్వారా అమెరికా అధికారులతో మాట్లాడి ఆయనను స్వదేశానికి రప్పించే ప్రయత్నం చేస్తామని సిట్ అధికారులు పేర్కొన్నారు.

# శశిథరూర్ సారథ్యంలో ఎంపీల బృందం

- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచానికి భారత్ గళం
- అమెరికా ఖండ దేశాల్లో భారత ఎంపీల అఖిలపక్ష బృందం "శాంతి యాత్ర"
- కాంగ్రెస్ నేత శశిథరూర్ నేతృత్వం, వివిధ పార్టీల ఎంపీల భాగస్వామ్యం
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తరఫున గట్టి సందేశం
- న్యూయార్క్ 9/11 స్మారకం వద్ద నివాళులతో యాత్ర ఆరంభం
- పర్యటనలో తెలుగుదేశం పార్టీ ఎంపీ జి.ఎం. హరీష్ బాలయోగి కూడా
- గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్ దేశాల్లోనూ పర్యటనలు




ఉగ్రవాదంపై తమ గళాన్ని మరింత బలంగా వినిపించేందుకు, ఈ విషయంలో భారత్ దృఢ వైఖరిని ప్రపంచానికి చాటిచెప్పేందుకు భారత పార్లమెంటు సభ్యుల అఖిలపక్ష బృందం అమెరికా ఖండ దేశాల పర్యటనకు శ్రీకారం చుట్టింది. "శాంతి యాత్ర"గా పేర్కొంటున్న ఈ పర్యటనకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ నాయకత్వం వహిస్తున్నారు. ఉగ్రవాదం విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ మౌనంగా ఉండబోమని, దానికి తలొగ్గే ప్రసక్తే లేదని ప్రపంచానికి స్పష్టం చేయడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని థరూర్ వెల్లడించారు.శనివారం సాయంత్రం న్యూయార్క్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ వద్ద ఉన్న 9/11 స్మారకాన్ని సందర్శించి, అమెరికా చరిత్రలోనే అత్యంత దారుణమైన ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళులర్పించడంతో ఈ ఎనిమిది మంది ఎంపీలు, అమెరికాలో భారత మాజీ రాయబారి తరణ్‌జిత్ సింగ్ సంధూ తమ యాత్రను ప్రారంభించాల్సి ఉంది. అక్కడ వారు ప్రవాస భారతీయులు, మీడియా ప్రతినిధులతో కూడా సమావేశమవుతారు.

**పర్యటన వివరాలు, సభ్యులు:**

ఈ బృందంలో శశిథరూర్‌తో పాటు లోక్ జనశక్తి పార్టీ నుంచి శంభవి, జార?ండ్ ముక్తి మోర్చాకు చెందిన సర్ఫరాజ్ అహ్మద్, శివసేన నేత మిలింద్ మురళీ దేవర ఉన్నారు. అలాగే, భారతీయ జనతా పార్టీ నుంచి శశాంక్ మణి త్రిపాఠి, భువనేశ్వర్ కలిత, తేజస్వి సూర్య, జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డీఏ) భాగస్వామ్య పక్షమైన తెలుగుదేశం పార్టీ నుంచి జి.ఎం. హరీష్ బాలయోగి ఈ ప్రతినిధి బృందంలో సభ్యులుగా ఉన్నారు. న్యూయార్క్ పర్యటన అనంతరం ఈ బృందం గయానా, పనామా, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు వెళ్లనుంది. ఆ తర్వాత తిరిగి అమెరికాకు వచ్చి అక్కడి నాయకులు, చట్టసభ సభ్యులు, ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే కీలక వ్యక్తులతో సమావేశాలు నిర్వహించనుంది.

**ఉగ్రవాదంపై భారత్ స్పష్టమైన వైఖరి:**

భారత్ నుంచి బయలుదేరే ముందు శశి థరూర్ మాట్లాడుతూ... "దేశం తరఫున మాట్లాడేందుకు, మన దేశం అత్యంత క్రూరమైన రీతిలో ఉగ్రవాదుల దాడికి గురైన భయంకరమైన సంక్షోభం గురించి వివరించేందుకే మేం వెళ్తున్నాం" అని తెలిపారు. "మన దేశం తరఫున, మన ప్రతిస్పందన గురించి స్పష్టంగా, దృఢంగా మాట్లాడాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాదం కారణంగా మేం మౌనంగా ఉండబోమనే సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలి" అని ఆయన నొక్కి చెప్పారు.పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఉగ్రవాదులు గతంలో పహల్గామ్‌లో 26 మంది పౌరులను దారుణంగా హత్య చేసిన ఉదంతాన్ని, అనంతరం భారత్ పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన విషయాన్ని థరూర్ ప్రస్తావించారు. ఆ తర్వాత పాకిస్థాన్ కూడా భారత్‌పై దాడులకు దిగిందని, ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు వంటి పౌర నిర్మాణాలను లక్ష్యంగా చేసుకుందని, ఇది ఉద్రిక్తతలను మరింత పెంచిందని ఆయన వివరించారుపాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఉగ్రవాదులు గతంలో పహల్గామ్‌లో 26 మంది పౌరులను దారుణంగా హత్య చేసిన ఉదంతాన్ని, అనంతరం భారత్ పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన విషయాన్ని థరూర్ ప్రస్తావించారు. ఆ తర్వాత పాకిస్థాన్ కూడా భారత్‌పై దాడులకు దిగిందని, ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు వంటి పౌర నిర్మాణాల నులక్ష్యంగా చేసుకుందని, ఇది ఉద్రిక్తతలను మరింత పెంచిందని ఆయన వివరించారు.వరల్డ్ ట్రేడ్ సెంటర్ స్మారకం వద్ద యాత్రను ప్రారంభించడం ద్వారా "ప్రపంచం ఈ వాస్తవాలను చూడకుండా పక్కకు తప్పుకోవద్దని మేం కోరుకుంటున్నాం. ఉదాసీనతతో సత్యాన్ని దాటవేయాలని మేం ఆశించడం లేదు" అనే థరూర్ సందేశానికి ప్రాధాన్యతనిస్తున్నట్లు స్పష్టమవుతోంది. 2001 సెప్టెంబర్ 11న వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై జరిగిన ఉగ్రదాడిలో 2,731 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడికి పాల్పడిన అల్-ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్‌కు పాకిస్థాన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పించి, రక్షణగా నిలిచిందని, చివరకు అమెరికా నేవీకి చెందిన ఎలైట్ సీల్స్ యూనిట్ అబోట్టాబాద్‌లో అతడిని మట్టుబెట్టిందని కూడా ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలి అని థరూర్ అన్నారు ."శాంతి, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వంటి విలువలను ప్రపంచంలో కాపాడాల్సిన అవసరాన్ని, ద్వేషం, హత్యలు, ఉగ్రవాదాన్ని భారత్ వ్యతిరేకిస్తుందన్న నిజాన్ని ఈ యాత్ర ప్రపంచానికి గుర్తుచేస్తుంది" అని థరూర్ అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్ ఐక్యంగా ఉందని ఈ అఖిలపక్ష పర్యటన చాటుతోంది.

## మిల్లా ఆరోపణలపై విచారణ చేపట్టాలి : కేటీఆర్



మిస్ వరల్డ్ పోటీల్లో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగీకి జరిగిన అవమానం తనను బాధించిందని %దీ=ూ% నేత KTR ట్వీట్ చేశారు. ఇలాంటి వేదికలపై ఎదుర్కొన్న అనుభవాలను చెప్పేందుకు ఎంతో ధైర్యం కావాలన్నారు. మిల్లా ఆరోపణలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలతో తెలంగాణ పరువును కాంగ్రెస్ సర్కార్ దెబ్బతీసిందని మరో నేత సబిత దుయ్య బట్టారు. మరోవైపు మాగీ వ్యాఖ్యలను మిస్ వరల్డ్ పోటీల నిర్వాహకులు ఇప్పటికే ఖండించారు.

## కవితపై సస్పెన్షన్ వేటు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సంతోష్ రావు సామ సంచలన వ్యాఖ్యలు**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై త్వరలోనే సస్పెన్షన్ వేటు పడుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి. ఏ క్షణమైనా కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారన్న ఆయన..కేటీఆర్ ను కాకుండా జోగినపల్లి సంతోష్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేయనున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఉన్నాయని కవిత చేసిన వ్యాఖ్యలను సామ ఉటంకిస్తూ ఆ దయ్యాలు ఎవరో కాదుసంతోష్ రావు, కేటీఆర్ , హరీష్ రావు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవితపై వేటు వేస్తే ఆమె సొంతంగా పార్టీ ఏర్పాటు చేస్తుందని, ఇందులో ఎలాంటి అనుమానం అక్కర్లేదని చెప్పారు. కేసీఆర్ తో కవిత భేటీ కాకుండా సంతోష్ రావు అడ్డుపడుతున్నాడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఏం చేయాలో, ఎవర్ని కలవాలో సంతోష్ రావ్ నిర్ణయిస్తున్నారని చెప్పారు. కేసీఆర్ ను కలిసేందుకు వచ్చే ఎమ్మెల్యేల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఇక, కవితతో మాట్లాడి సమస్యను పరిష్కరించే ఆలోచన కేటీఆర్ చేయడం లేదని, ఆయన ఆ దిశగా ఆలోచించడం లేదన్నారు. కేసీఆర్ ను సొంత మనుషులే వెన్నుపోటు పొడుస్తారన్న సామ%ౌ% ఆయన పరిస్థితి జయలలితగా మారిందన్నారు. కుటుంబం విచ్ఛిన్నం అవుతున్నా ఏమి మాట్లాడలేని నిస్సహాయుడిగా మారాడని చెప్పారు. గతంలోపార్టీ అంతర్గత విషయాలను బయటకు వచ్చి మాట్లాడితే చర్యలు తీసుకున్న కేసీఆర్.. ఇప్పుడు ఏం చేయలేని స్థితిలో ఉన్నారన్నారు.

## బీజేపీలోకి కవిత డీకే అరుణ రియాక్షన్ ఇదే



కేసీఆర్‌కు కవిత రాసిన లేఖపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. కవిత ఉద్దేశపూర్వకంగానేఈ లేఖ రాసి, లీక్ చేయించారని ఓ వైపు, కేటీఆర్ హరీష్ రావులు కలిసి ఈ లేఖను బయటకు రిలీజ్ చేయించారని మరోవైపు ప్రచారం జరుగుతోంది.బీఆర్ఎస్‌లో ప్రాధాన్యత లేకపోవడంతో కొత్త పార్టీ ఏర్పాటుకు కవిత రెడీ అయ్యే, కేసీఆర్ చుట్టూ కొంతమ ంది కోవర్టులు ఉన్నట్టు ఆరోపించారనే చర్చ జరుగుతోంది. అయితే, బీఆర్ఎస్ ను వీడి కొత్తగా పార్టీ ఏర్పాటు చేస్తే ఆమె మరో షర్మిల అవుతుందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలోనే కవిత బీజేపీలో చేరుతారు అనే ప్రచారం కూడా విస్తృతంగా జరుగుతోంది. దీనిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ సంచలన వ్యాఖ్యలు చేశారు. కవితను ఎట్టి పరిస్థితుల్లో బీజేపీలో చేర్చుకోమని స్పష్టం చేశారు. ఎవరిని బడితే వారిని పార్టీలో చేర్చుకోమని, పార్టీలో చేరుతామని వచ్చే వాళ్ల ప్రొఫైల్ చూసి చేర్చుకుంటామని చెప్పారు. అన్ వాంటెడ్ గెస్టులను పార్టీలోకి ఆహ్వానించబోమని తెలిపారు.ఇక, కేసీఆర్ కు కవిత రాసిన లేఖ ఎలా బయటకు వచ్చింది అనేది కేసీఆర్ , కేటీఆర్ , కవితకు మాత్రమే తెలియాలని చెప్పారు డీకే అరుణ. కుటుంబ సభ్యులు లేదా కవిత సన్నిహితులే ఈ పని చేసి ఉంటారని , దీని వెనక ఎవరున్నారు అనేది కవిత సమాధానం చెప్పాలన్నారు అరుణ.

## బీఆర్ఎస్‌లో కుతుకుత ఇదేనా అసలు కథ



కవితను కేసీఆర్ కూడా దూరం పెట్టాడా..? ఆమె మాట వినేందుకు కూడా ఇష్టపడటం లేదా..?కేసీఆర్‌గారాలపట్టిగా పేరు తెచ్చుకున్న కవితకు తండ్రితో అసలు గ్యాప్ ఎందుకు వచ్చింది..? తన వారసత్వం కొడుకుకు మాత్రమే చెందాలని దానికి అడ్డుపడే వారెవరనీ దగ్గరికి తీసుకోవద్దని అనుకుంటున్నాడా? అంటే అవుననే ప్రచారం జరుగుతోంది.అందరూ అనుకుంటున్నట్టుగా కేటీఆర్ కవిత మధ్య అభిప్రాయబేధాలు రావడంతోనే కవిత రాసిన లేఖ బయటకు వచ్చిందని అంటున్నా.. కేసీఆర్ సైతం ఆమెను దూరం పెట్టడమే ఇందుకు కారణమని పొలిటికల్ సర్కిల్లో ప్రచారం జరుగుతోంది. కవిత జైలుకు వెళ్లి వచ్చాక రాజకీయాలకు దూరంగా ఉండాలని కేటీఆర్ చేసిన ప్రతిపాదనను కేసీఆర్ కూడా సమర్థించారని, ఇదే కవిత అసంతృప్తికి కారణమైందని, దాంతోనే ఆమె సొంతంగా జాగృతి తరఫున కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందని బీఆర్ఎస్ లో జరిగిన చర్చ.కేసీఆర్ చేసిన ప్రతిపాదనను అంగీకరించి రాజకీయా లకు కొద్ది కాలం దూరంగా ఉన్నప్పటికీ తర్వాత ఫుల్ యాక్టివ్ అయ్యారు కవిత. ఇదే కవితను కేసీఆర్ దూరం పెట్టేందుకు కారణమైందని, ఆమెకు అపాయింట్ మెంట్ నిరాకరించేందుకు రీజన్ అని వాదనలు వినిపించాయి. కవితపై కేసీఆర్ ఎంత ఆగ్రహంగా ఉన్నా, ఆమెపై అంతే ప్రేమే ఉంటుందనేది ఓపెన్ సీక్రెట్. కానీ , ఆమెకు అపాయింట్ మెంట్ ఇవ్వనంత దూరం పెట్టారంటే..అందుకు కేటీఆర్ ప్రధాన కారణమని కవిత భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో కవితపై లిక్కర్ స్కామ్ మరకలు ఉండటంతో తన వారసుడిగా కవిత కంటే కేటీఆర్ ను ప్రమోట్ చేయాలని కేసీఆర్ ఫిక్స్ అయినట్లుగా తెలుస్తోంది.ఈ ప్రయాణంలో కవిత, కేటీఆర్ కు అడ్డంకిగా మారుతుందని తన గారాలపట్టిని కేసీఆర్ దూరం చేసుకున్నారన్న వాదనలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇందులో నిజమెంతో కానీ, జరుగుతూన్న పరిణామాలు మాత్రం అందుకు అద్దం పట్టేలా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పశువుల అక్రమ రవాణాను అరికట్టండి



**చర్ల, మే 25**

చర్ల మండలంలో ఆవుల అక్రమ రవాణా రోజుకి విపరీతంగా పెరిగిపోతుందనీ తక్షణమే ఈ అక్రమ రవాణా నీ అధికారులు అరికట్టాలని బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరణ్ డిమాండ్ చేశారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ అధిక సంఖ్యలో ట్రాలీలలో లారీల్లో పశువులను అత్యంత దారుణంగా కుక్కి కుక్కి మెడలు విరిచి కాళ్ళు కట్టేసి నీరు లేకుండా గడ్డి పెట్టకుండా అత్యంత హింసాత్మకంగా పశువుల రవాణా చర్ల మండల కేంద్రంగా కొనసాగుతుందనీ అతి పవిత్రంగా భావించే ఆవులు అక్రమ రవాణాకు గురి కావడం పట్ల చర్ల మండల హిందూ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తుందనీ అన్నారు .రాత్రి పగలు తేడా లేకుండా ఆవుల అక్రమ రవాణా జరుగుతుంటే స్థానిక అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. సంత పాటదారుల కనుసన్నల్లోనే ఈ అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు విస్తృతంగా ప్రజల్లో ప్రచారం జరుగుతుందనీ తెలిపారు. అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోకాపోవడం పట్ల అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆవుల అక్రమ రవాణానీ అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు చర్ల నుండి ములుగు వైపుగా హైదరాబాదుకు ఈ పశువులను తరలిస్తున్నారని అన్నారు.అధికారులు ఈ విషయాన్ని చూసి చూడనట్లు ఉండడంతో కొందరు అక్రమార్కులు ఎటువంటి భయం లేకుండా యథేచ్ఛగా మూగజీవాలను అక్రమ రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనీ ఆరోపించారు కొన్నిసార్లు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ చర్యలు శూన్యంగా ఉంటున్నాయని అన్నారు. ఒక్కోసారి వార్తలు రాస్తున్న విలేకరులపై కూడా దాడులకు దిగుతున్నారని అన్నారు కేవలం ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే జరగవలసిన పశువుల సంత చర్ల లో నిరంతరం ప్రతి రాత్రి యథేచ్ఛగా కొనసాగుతుందనీ తెలిపారు పంచాయతీ చూపించిన పరిమితి ప్రదేశాల్లో కాకుండా మండలంలో ఇతర ప్రాంతాలలో కూడా ఆవులను అధిక సంఖ్యలో కట్టేస్తున్నారు పశువుల క్రయవిక్రయాలపై కేంద్రం ఎన్నో నిబంధనలు విధించినప్పటికీ ఏమి కూడా పాటిస్తున్నట్టు కనిపించడం లేదు అని అంతేకాకుండా బహిరంగం ప్రదేశాల్లో కొన్నిచోట్ల ఆవులు ఎద్దులు గేదలు కళేబరాలను విక్రయాలు చేస్తున్నారని వాటిని హైదరాబాద్ కి తరలిస్తున్నారని తెలుస్తోందనీ అధికారులు తప్పనిసరిగా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. పశు రవాణా చట్టం 1978 ద్వారా పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే మండల స్థాయి తీర్మానం చేయాల్సి ఉంటుందనీ ఒక ట్రాలీ అయితే రెండు పశువులు లేదా లారీ అయితే నాలుగు పశువులను మాత్రమే ఎక్కించాలనీ వాటికి నీరు ఉండాలి మేత తప్పకుండా ఉండాలనీ ప్రతి అరగంటకు ఒకసారి పశువులను వాహనం దింపి సేదతీరే విధంగా చర్యలు తీసుకోవాలనీ అన్నారు గర్భంతో ఉన్న పశువులను ఎట్టి పరిస్థితుల్లో తరలించకూడదనీ అలా కాదని రవాణా చేస్తే ఆ వాహనాన్ని పోలీసులు సీజ్ చేయాలనీ తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ అయితే ఇక్కడ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని జరుగుతున్న పరిణామాల దృష్ట్యా అర్థమవుతుంది అని అన్నారు .అధికారుల నిర్లక్ష్యం కారణంగా చర్ల మండల కేంద్రం నుంచి భారీ ఎత్తున గోవులు చర్ల మండలం నుండి జిల్లాలకు రాష్ట్రాలకు తరలిస్తున్నారనీ వాపోయారు తక్షణమే ఈ అక్రమ రవాణాని ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని నిలిపివేయాలని అక్రమ పశువుల రవణదారులపై కఠినమైన చర్యలు తీసుకొని మూగజీవాలను అక్రమ రవాణా దారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు .లేని ఎడల గోవుల రక్షణ కొరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# న్యాయ కళాశాలను మంజూరుచేయాలి

**ఈ నెల 31ధర్నాను జయప్రదం చేయండి**

**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ**



**చర్ల, మే 25**

చర్ల మండలం ఆదివారం కొయ్యూరు పంచాయతీ రేగుంట గ్రామంలో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేయాలనే ఒక ఉద్యమ రూపంలో ప్రభుత్వానికి తెలియజేయాలని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ ,తెలంగాణ రాష్ట్రం సరిహద్దులో అయా రాష్ట్రాలకు కేంద్ర బిందువుగా ఉన్న భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేస్తే ఈ ప్రాంత ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,పేద విద్యార్థులు న్యాయ శాస్త్రంలో చదువుకునే ఒక గొప్ప అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు విద్యపై ప్రత్యేక దృష్టి సారించి ఈ ఏజెన్సీ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేయడానికి ఇలాంటి న్యాయ కళాశాలలు ఏర్పాటు చేసే అవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. షెడ్యూల్ ప్రాంతం పంచాయతీరాజ్/ పేసా /చట్టం 1998 లోబడి మరియు షెడ్యూల్ ప్రాంతం/ పెసా/చట్టం నియమాలు 2011 జీవో నెంబర్ 66 తేదీ 24/3/ 2011 లోని విద్యా హక్కు చట్టం 1982 ప్రకారం షెడ్యూల్ ఏరియా/ పేసా /.చట్టం. 1998 లోని విద్యా చట్టం 1982 ప్రకారం /టీఏసి/. ట్రైబల్ అడ్వైజర్ కౌన్సిల్ మీటింగ్ ఏర్పాటు చేసుకొని జీవో నెంబర్ 3 కి బదులుగా మరొక జీవో షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ పీసా చట్టం 1998 లోబడి మరియు షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ విస్తరణ పీసా నియమాలు. 2011 జీవో నెంబర్ 66 ది 24 /3 /2011 లోని విద్య చట్టం. 1982 ప్రకారం. పీసా చట్టం 1998 ప్రకారము రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయవచ్చునని అన్నారు.. ఈ కార్యక్రమంలో శరెం సాంబశివరావు. ఇర్ప రాజు. శరెం రవీంద్ర. శరెం సూర్యనారాయణ. కలం శ్రీను. కలం సురేష్. శరెం నారాయణరావు. శరెం వెంకటేష్. శరెం రామకృష్ణ. శరెం ప్రవీణ్ పాల్గొన్నారు.

# ఘనంగా వాడబలిజ సేవా సంఘం ఆవిర్భావ వేడుక



**చర్ల, మే 25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం సి.కత్తి గూడెం గ్రామంలో కొప్పుల రాంబాబు అధ్యక్షతన వాడబలిజ సేవా సంఘం ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఎగరవేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ గౌరవ అధ్యక్షులు చింతూరి. వెంకట్రావు పాల్గొని ముందుగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా చర్ల మండల వాడబలిజ సేవా సంఘం అధ్యక్షులు ఎర్రావుల. ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ వాడ బలిజీలు రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడి ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం వాడ బలిజలను చిన్నచూపు చూస్తుందని, వాడబలిజలకు ప్రత్యేకంగా సొసైటీలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరికి లైసెన్సులు, శాశ్వత సభ్యత్వాలు మంజూరు చేయాలని అన్నారు . పలుకుబడి ఉన్న వారికే కేటాయించకుండా అధికారులు అందరిని సంప్రదించి అర్హులకు లైసెన్సులు, శాశ్వత సభ్యత్వాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చర్ల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా. శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి అండగా ఉంటుందని అధైర్య పడవద్దు అని మీ సమస్యలని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సంకపాప. గణపతి, జిల్లా అధ్యక్షులు తోట. ప్రశాంత్, ఉపాధ్యక్షులు గొర్ల. మధు, గగ్గూరు. సాంబశివరావు, గోవర్ధన్, బద్ది. శ్రీనివాసరావు, బొల్లె. నాగరాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణ స్థల పరిశీలన



**హైదరాబాద్, మే 25**

హైదరాబాద్ లోని కొకపేటలో గల తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణ స్థలాన్ని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్,హైదారాబాద్ మాజీ మేయర్ బొంత్ రామ్మోహన్,కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్,నర్సింగి మాజీ కౌన్సిలర్ గోపాల గణేష్ కుమార్,మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తితో కలిసి పరిశీలించారు.మున్నూరు కాపు ఆత్మ గౌరవ భవన నిర్మాణం కోసం త్వరలోనే తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారినీ కలసి భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరడం జరుగుతుంది.భవన నిర్మాణం పూర్తయితే మున్నూరు కాపు కులంలోనీ పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. పలు సభలు సమావేశాలు నిర్వహించడం కోసం వీలుగా ఉంటుందని పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు త్రైత సిద్ధాంత

# జ్ఞానం తెలుసుకోవాలి

**- విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం**

**నిర్వహిస్తున్న ఎల్కతుర్తి కమిటీ సభ్యులు**



**హసన్ పర్తి, మే 25**

ఆదివారం నాడు త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ 101 త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని హనుమకొండ జిల్లా చింతగట్టు క్యాంపు పరిధిలోని భీమారం లొ ఆదివారము రోజున విస్తృతంగా దైవ జ్ఞాన ప్రచారం నిర్వహించారు. ఎల్కతుర్తి కమిటీ సభ్యులు మాట్లాడుతూ దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానమును తెలియజేస్తుంది ప్రతి ఒక్కరు కర్మయోగం విశిష్టత. త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలని ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత గ్రంథాల ప్రచారం నిర్వహిస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలుగా విభజింపబడి ఉన్నాడని. జీవాత్మ. ఆత్మ. పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు. భగవద్గీతలో కర్మయోగం. బ్రహ్మయోగం భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయటపడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞానవేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి, కమిటీ సభ్యులు, వెంకట్, శ్రీరామోజు సతీష్ చారి, రాకేష్ , సిద్ధార్థ్, ఆశ్రిత, క్షేత్రజ్ఞ, రాణి, జ్యోతి, రేవతి, స్రవంతి, శ్రీలత, అనూష, దివిజ, రిసాన్,మోక్షజ్ఞ, దైవజ్ఞాన ప్రచారంలో పాల్గొన్నారు

# నూతన ఏసీపిని మర్యాదపూర్వకంగా కలిసిన టిఆర్ఆర్ఎస్ నేతలు



**ఎల్కతుర్తి, మే 25**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ కాజీపేట ఎసిపి గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పింగిలి ప్రశాంత్ రెడ్డి ని ఆదివారం టీఆర్ఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎ సి పి కార్యాలయం లొ ఆయనకు పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజల అధికారిగా పింగిలి చక్కటి పేరు సంపాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఏసీపి మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు జీలుగా విత్తనాలు రైతులు ఎందుకు పండించడం లేదని అన్నారు. జీలుగా విత్తనాలను కూరగాయలు రైతులు పండించాలని తెలిపారు. రైతులు ఎందుకు అన్ని రకాల పంటలు పండించి రైతులు కూడా గౌరవంగా బ్రతకాలని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించాలని నకిలీ విత్తనాల సరఫరాపై దృష్టి పెట్టి పోలీసులకు సమాచారం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్ నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మర్ డాన్స్ క్యాంప్

**చర్ల, మే 25**





చర్ల మండల కేంద్రంలో పీ ఏ అకాడమీ హైద్రాబాద్ వారిచే 45 రోజులు గా సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ నిర్వహించటం జరిగింది.. ఈ డ్యాన్స్ క్యాంప్ కు చర్ల మండలంలోని చిన్నారులు కు 45 రోజులు పూర్తయిన సందర్భంగా ఆదివారం సమ్మర్ డాన్స్ క్యాంప్ లో పాల్గొన్న వారికీ అకెడమి సర్టిఫికెట్ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భగా నిర్వాహకులు నూప ప్రశాంత్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మీకోసం మేమున్నాం టీం ఛైర్మెన్ డాక్టర్ “నీలి ప్రకాష్ ,చర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ ఇర్ప శ్రీను , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీమలమర్రి మురళి ,బి ఆర్ ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కుప్పాల సౌజన్య, పిల్లల తల్లి తండ్రులు., తదితరులు పాల్గొన్నారు.

# వ్యయానికి సహాయం వ్యవసాయం వ్యవసాయానికి ఏఐ సహాయం

**ఆధునాతన సాంకేతికతతో అన్నదాతకు అండ**

**ఎన్ ఐ ఆర్ డి లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సకు కేంద్ర బాధ్యతలు**

**దేశంలో కృత్రిమ మేధా విస్తరణ, కొత్త ప్రాజెక్టుల రూపకల్పనపై దృష్టి**



**చిగురుమామిడి, మే 25**

కృత్రిమ మేధాశక్తి పెరిగినప్పటి నుంచి కొత్త కొత్తపుంతలు తొక్కుతున్న టెక్నాలజీ కొత్త ఆలోచనలతో యంత్రాలు మనిషి అవసరం లేకుండా వాటంతటవే నాట్లు వేస్తున్నాయి. నీళ్లు పెడుతున్నాయి, కలుపు తీస్తున్నాయి.. ఎరువులు వేస్తున్నాయి..పంట ఎదుగుదలను పరిశీలిస్తున్నాయి. చీడపీడలను గుర్తిస్తున్నా యి.క్రిమిసంహారక మందులు చల్లుతున్నాయి.. కోతలు కోస్తున్నాయి.. చైనా, ఇజ్రాయిల్,జపాన్,అమెరికా, తదితర దేశాల్లో సాగుతున్న ఆధునిక వ్యవసాయంలోని ఆటోమేటెడ్ విధానాలివి.. మనదేశంలోనూ ఇలాంటివి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇటీవల హైదరాబాదులో ఉన్న జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్ఐఆర్డీ)లోనీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కు కృత్రిమ మేధా (ఏ ఐ)ఆధారిత ప్రాజెక్టుల రూపకల్పన అమలు విస్తరణ బాధ్యతలను అప్పగించింది.కృత్రిమ మేధ: అభివృద్ధి చెందిన పలు దేశాల్లో అన్ని రంగాల్లో కృత్రిమ మేధాను వాడుతున్నారు. ప్రకృతి విపత్తులపై రైతులను ముందుగానే అప్రమత్తం చేయడం. కాలానికి తగిన పంటల సాగు ఎరువులు పురుగుల మందుల వాడకాల్లో ఈ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అల్గారిదం వాడకం వల్ల కచ్చితంగా విశ్లేషణ లభిస్తుంది. మిషన్ లెర్నింగ్ తో పంటల నుంచి కలుపు మొక్కలను తొలగించడానికి ఆకుల, పరిమాణం, ఆకారం, రంగును కంప్యూటర్ విజన్ విశ్లేషిస్తుంది. తద్వారా ఖచ్చితమైన విశ్లేషణ దొరుకుతుంది. పంటల్లో జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు.

**దిగుబడి అంచనాలు..గ్రేడింగ్:**

పంట దిగుబడులను ఎంతవరకు వస్తుంది తెలుసుకునేందుకు రియల్ టైమ్ లో ఏ ఐ.. అల్గారిదంలను ఉపయోగిస్తుంది 3%ు% మ్యాపింగ్, సెన్సార్లు, డ్రోన్లు నుంచి డేటాను విశ్లేషించి ఖచ్చితమైన దిగుబడిని అంచనా వేస్తుంది. ఆధునిక సాంకేతికతో పంట ఉత్పత్తులను పరిమాణం, రంగు ఆధారంగా గ్రేడింగ్ చేయొచ్చు. పూర్తి సమాచారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుతుంది.

**డ్రోన్లు:**

విత్తనాలు,ఎరువులు,పురుగులు మందుల పిచికారితో పాటు మొక్కల వ్యాధులను గుర్తించడానికి డ్రోన్లు ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా తక్కువ శ్రమతో అతి తొందరగా పనిని పూర్తి చేయవచ్చు. పంటలకు రక్షణ: దొంగలు, జంతువులు, పక్షుల నుండి పంటల రక్షణకు ఏ ఐ..ద్వారా వీడియో సర్వైలైన్స్ సిస్టమ్.. కంప్యూటర్ విజన్ తో పశువులు, దొంగల ప్రవేశాలను గుర్తించి అప్రమత్తం చేస్తుంది. మార్కెట్ ధరల అంచనా: కృత్రిమ మేధా క్లౌడ్ మిషన్ లెర్నింగ్, సాటిలైట్- ఇమేజింగ్ సాంకేతికతల సహాయంతో



ఎప్పటికప్పుడు ధరల అంచనా రోజు వారి మార్పులు సమాచారం తెలుస్తుంది.

**పంటల యాజమాన్యం:**

మార్కెట్లో అవసరాలను అంచనా వేసి సాగును నిర్దేశించేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఏ ఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవొటి) పరిజ్ఞానాన్ని ఉపయోగించి రియల్ టైమ్స్ సెన్సార్ డేటా విశ్లేషణ ద్వారా పంట ఉత్పాదకత అవసరలను అనుగుణంగా తెలుసుకుంటారు.

ఆధునికతతో రైతును అప్రమత్తం చేస్తుంది. వ్యాయానికి సహాయం చేస్తుంది అధికారుల నుంచి సరైన సలహాలను సూచనలను తీసుకుంటుంది.

**మనదేశంలో ఇప్పుడిప్పుడే మొదలవుతుంది..**

కేంద్ర ప్రభుత్వం రూ. 2,817 కోట్లతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ న్ ఏర్పాటు చేసింది. డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఏ ఐ, బిగ్ డేటా, రిమోట్ సెన్సింగ్ లతో సహా సరికొత్త సాంకేతికతలను ఇందులో పొందుపరిచింది. అన్ని రాష్ట్రాల్లో ఏఐ ప్రాజెక్టుల నిర్వహణకు జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థలకు బాధ్యతలు అప్పగించింది. దేశవ్యాప్తంగా డ్రోన్ల వినియోగాన్ని పెంచేందుకు' నమో డ్రోన్ దీ దీ 'పథకం కింద మహిళా సంఘాల ద్వారా 15 వేల డ్రోన్లను మంజూరు చేసింది. దేశంలో ఇప్పటికే ఏఐ సహాయంతో తయారు చేసిన 'కిసాన్ సువిధ' లాంటి యాప్ లు రైతులకు సేవలందిస్తున్నాయి.మైక్రోసాఫ్ట్, అమెజాన్, సిస్కో సంస్థలతో ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోంది.తగిన సాంకేతికత మౌలిక వసతులు లేనందున దేశంలో ఏటా పెద్ద ఎత్తున పంట వృధా అవుతుంది. కృత్రిమ మేధా సహాయంతో ఆ సమస్యలను పరిష్కరించి, దిగుబడిని పెంచాలన్నది ఈ ఒప్పంద లక్ష్యం. దీనికోసం ఐదు కోట్ల మంది రైతుల సమాచారాన్ని కేంద్రం ఈ సంస్థకు అందజేసింది. మైక్రోసాఫ్ట్ 100 గ్రామాల్లో పని ప్రారంభించగా, అమెజాన్ మొబైల్ యాప్ తో రైతులకు మార్గ నిర్దేశం చేస్తుంది. ఈ చర్యలను పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన చోట గత ఏడాది 30% అధిక దిగుబడి సాధించినట్లు 'నీతి అయోగ్' పేర్కొంది. ఇంకా అభివృద్ధి చేస్తే ఖచ్చితమైన మార్పును సాధించవచ్చు అధిక దిగుబడులతో రైతులకు కొత్త ఆర్థిక వ్యవస్థను సృష్టించవచ్చని ఏఐ ముందు తరాలకు అన్ని రంగాల్లో ఇది ఉపయోగపడుతుందని విశ్లేషకులు భావించారు.



**ఏఐ విస్తరణకు సెంటర్ ఆఫ్ ఎక్సలె న్స్ సహాయం**

కేంద్రం మాకు కీలక బాధ్యతలు అప్పగించింది. దీనిపై ఇటీవలే అన్ని రాష్ట్రాల కార్య దర్శులతో వర్క్ షాప్ ఏర్పాటు చేసి కార్యచరణ చేపట్టాం. ఏఐ విస్తరణకు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ సహాయం అందిస్తుంది. విస్తృత పరిశోధనలు చేపట్టడంతో పాటు, అంకురాలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు,రాష్ట్ర ప్రభుత్వ సంస్థల భాగస్వామ్యంతో వినూత్న ప్రాజెక్టులను రూపకల్పన చేసి ప్రయోగాత్మకంగా వాటిని అమలు చేస్తామని తెలిపారు.

**- ఎన్ ఐ ఆర్ డి డైరెక్టర్ జనరల్ నరేంద్ర కుమార్**



## జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు జిల్లా నుంచి

# అధిక సంఖ్యలోజర్నలిస్ట్టలు తరలిరావాలి

**- పోస్టర్ ఆవిష్కరణ - జిల్లా అధ్యక్షుడు మస్కపూరి సుధాకర్**



**ఎల్కతుర్తి, మే 25**

తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆవిష్కరించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 31న హైదరాబాద్లో జరిగే సభకు పాత్రికేయులు భారీగా తరలిరావాలని టీడబ్ల్యుజేయూ (హెచ్143) జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్షం రాజుకుమార్, రాష్ట్ర కార్యదర్శి తడక రాజ్నారాయణలు కోరారు. ఆదివారం నాడు 25 వసంతాల పోస్టర్ను ఎల్కతుర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆవిర్భవించి 25వ వసంతంలోకి అడుగు పెడుతుందని, ఇందులో భాగంగా హైదరాబాద్ జలవిహార్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసమే అల్లం నారాయణ ఆధ్వర్యంలో టీడబ్ల్యుజేయూ 143 యూనియన్ ఆవిష్కరించిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అన్ని వర్గాల ప్రజలు, ఉద్యమ సంఘాలను సంఘటితం చేసిన ఘనత టీజీఎఫ్ ఉన్నారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన జర్నలిస్ట్ ఫోరం రజతోత్సవ సంబరాలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి,నాయకులు కక్కెర్ల అనిల్ కుమార్,తాళ్లపల్లి వేణు, పబ్బు సతీశ్, కొన్నె దేవేందర్ రెడ్డి , బాణాల ధన్ రెడ్డి, సిద్ధూ, బాలసాని దేవేందర్ గౌడ్, వల్లాల వేణు, జన్నారపు వెంకటేష్, తాళ్ల శ్రీను, గట్టు రఘు, ఉస్కుల డేవిడ్, కొమునూరి రంజిత్, కందుకూరి రాజన్న, బండి కుమారస్వామి, నార్లగిరి మహేందర్, శ్రీనివాసరెడ్డి, హరీశ్, కందుకూరి మహేశ్, నల్లాల రాజిరెడ్డి, మౌటం శ్రీనివాస్, కొలుగూరి రాజుకుమార్, మహేశ్వర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన



**చిరుమామిడి, మే 25**

శుక్ర శనివారాల్లో రెండు రోజులపాటు చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలకు చెందిన యువ వికాసం దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల పత్రాల పరిశీలన జరిగినట్లు ఎంపీడీవో బాసం మధుసూదన్ తెలిపారు. వీరు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం ధృవీకరణ పత్రాల పరిశీలనలో భాగంగా మండలంలోని 17 గ్రామాల నుండి సుమారు 2,644 మంది అభ్యర్థులు హాజరై తమ తమ ధ్రువీకరణ పత్రాలు వెరిఫై చేసుకున్నారని ఎంపీడీవో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, మండల సూపరింటెండెంట్ ఎండి కాజా మొయినుద్దీన్,వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ

**నూతనంగా చేరబోవు విద్యార్థులకు ఆంగ్ల బోధన మెలుకువలు**

**మండల విద్యాధికారి వి.పావని**



**చిగురుమామిడి, మే 25**

రాష్ట్ర సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు చిగురుమామిడి మండల పరిధిలోని 21 ప్రాథమిక నాలుగు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, ఎస్జిటీ, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జిటీ ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు అయిదు రోజులపాటు వృత్యంతర శిక్షణ ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి వి.పావళి తెలిపారు. వీరు మాట్లాడుతూ శిక్షణలో భాగంగా ఈ నెల 20 నుండి 24 వరకు ఐదు రోజులపాటు ముల్కనూర్ మోడల్ స్కూల్ నందు శిక్షణ కార్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందన్నారు. ఈ శిక్షణలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాటుగా నూతనంగా చేరబోవు విద్యార్థుల కోసం ఎం అర్ పి లచే కెపాసిటీ బిల్డింగ్ అంశం ఆంగ్ల బోధనతో పాటు తెలుగు,ఇంగ్లీష్, గణిత,తదితర సబ్జెక్టులపై ఉపాధ్యాయులకు ప్రత్యేక బోధన మెళుకువలు శిక్షణ ద్వారా అందించినట్లు వారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న ఉపాధ్యాయులను ఎంఆర్పీలను సన్మానించారు. ఇట్టి శిక్షణా కార్యక్రమానికి సహకారం అందించిన ఉపాధ్యాయులకు, సిఆర్పి లకు సహకరించిన సిబ్బందికి మండల విద్యాధికారి వి. పావని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీలు శివరాం, కిరణ్, ఆంజనేయులు, మంగ,లావణ్య,కళ్యాణ్,రేచల్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి పోలీసు కస్టడీకి శ్రవణ్‌రావు?

**ఫోన్ ట్యాపింగ్ కేసులో పిటిషన్ దాఖలు చేసిన సిట్**

**హైదరాబాద్, మే 25:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడైన శ్రవణ్‌రావును ప్రిజనర్స్ ట్రాన్సిట్(పీటీ) వారెంట్‌పై కస్టడీలోకి తీసుకోవడానికి సిట్ అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకు సంబంధించి నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిసింది. ఈ కేసులో తనను అరెస్టు చేయొద్దంటూ సుప్రీంకోర్టు నుంచి మధ్యంతర రక్షణ పొందిన శ్రవణ్‌రావును అనూహ్యంగా ఇనుప ఖనిజం చీటింగ్ కేసులో హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే..! ఆ తర్వాత శ్రవణ్‌రావును ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సీసీఎస్ పోలీసులు కోర్టును ఆశ్రయించగా.. ఒక రోజు కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ క్రమంలో గత శుక్రవారం శ్రవణ్‌రావును సీసీఎస్ పోలీసులు కస్టడీకి తీసుకుని విచారించారు. అయితే.. తనపై అక్రమంగా చీటింగ్ కేసు నమోదు చేశారని ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండడంతో.. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి శ్రవణ్‌రావును కస్టడీకి తీసుకోవాలని సిట్ పోలీసులు ప్రయత్నాలను ప్రారంభించారు. వీలైనంత త్వరగా శ్రవణ్‌రావును పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకునే దిశలో అడుగులు వేస్తోంది.

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై



ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన ఆర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి  సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహి తంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మురుగునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి  ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యుల ను చేయడంతో పాటు, గ్రామాలను పరిపుష్టం చేసేలా కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంది.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

**- గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామిని గ్రామాభివృద్ధికి  జోడించాలి**



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు.  గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు.  అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామిలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే  పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది.  పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది.  వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది.  కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది.  పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది.  పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# నెరవేరని వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం

**- ఆశించిన ఫలితం సాధించని పథకం - గ్రామాల్లో మరింతగా చైతన్యం రావాల్సిందే**

**కర్నూలు:** దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం నేటికీ స్పష్టత లేదు. ఇంతకాలం ప్రచారం చేసినా ఇంకా లక్ష్యం నెరవేరడం లేదు.గ్రామ సీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు  కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో కొన్ని గ్రామాలు ఈ లక్ష్యం సాధించాయి.. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు.

అధికారుల కృషితోనే నియోజకవర్గంలో నూరు శాతంఓడీఎఫ్ దిశగా అడుగులు పడతాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలు దృష్టి సారించారు. దీంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ సాధించేం దుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలను కట్ చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు  ఉపయోగిస్తున్నారు.  దీనిఇకతోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబంధిం చినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు’ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి.  ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలవారితో ప్రచార బృందాల్ని ఏర్పాటుచేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. ఏపీలోని అనేక గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. మొత్తం 72లక్షల మరుగుదొడ్లు అవసర మైన ఏపీలో ఇప్పటికే 44.1 లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

**నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం**



**గుంటూరు :** మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు.  ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది.  కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ. మిర్చిని అధికంగా సాగు చేసిన గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, అనంతపురం జిల్లాల రైతులు ఈ నష్టాల్లో సింహభాగం భరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు నష్ట పరిహారం, బీమా చెల్లిస్తేనే రైతుకు భరోసా దక్కుతుంది.. నకిలీ, కల్తీ విత్తనాలమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టక పోతే మార్కెట్లో వారు పెత్తనం చెలాయిస్తారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి ఆదుకోవాల్సి ఉంది.

### మత్స్యకారులకు భారంగా

# మారిన చేపల వేట

ఆంధ్రప్రదేశ్‌లో వేలాది కుటుంబాలు సముద్రం మీద ఆధారపడి



జీవిస్తున్నాయి. చేపల వేటనే నమ్ముకుని వారు బతుకుతున్నారు. అయితే, మారిన పరిస్థితులలో వారికి బతుకు భారమవుతోంది. సముద్రంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తగ్గుతున్న ధరలు, పెరుగుతున్న దళారుల ప్రమేయం, వేట ఖర్చులు వారి భవిష్యత్‌ని ఆందోళనలోకి నెట్టి వేస్తున్నాయి. వేట సాగకపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు తప్పటం లేదు. ప్రభుత్వం ఇస్తున్న డీజిల్ ధరలో రాయితీని పెంచడంతోపాటు, సబ్సిడీపై ఇస్తున్న డీజిల్‌ను పెంచాలని మత్స్యకారులు కోరుతున్నారు. కోస్తా తీర ప్రాంతం వ్యాప్తంగా మూడున్నర లక్షల కుటుంబాలు నివసిస్తుండగా, చేపల వేట ద్వారా సుమారు 66 వేల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. 600 వరకూ మెకనైజ్డ్, మూడు వేలకుపైగా మోటరైజ్డ్ బోట్లపై మత్స్యకారులు చేపల వేట సాగిస్తున్నారు. సముద్రంలో ఎటువంటి ఆటంకాలూ లేనప్పుడు వేటకు వెళ్లి వీరంతా కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏవైనా ప్రతికూల పరిస్థితులు ఉంటే పస్తులు తప్పవు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో వాయుగుండాలు, తుపానులు వచ్చినప్పుడు రోజుల తరబడి వేటకు వెళ్లలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. కొన్ని సందర్భాల్లో నెలంతా ఖాళీగానే ఉంటున్నామని, అయినా తమను ఎవరూ ఆదుకోవట్లేదని మత్స్యకారులు వాపోతున్నారు. లీటర్ డీజిల్ ధర రూ.50 ఉన్నప్పుడు ప్రభుత్వం సబ్సిడీపై అందించేది. ప్రస్తుతం డీజిల్ లీటరు రూ.100కి పెరిగినా అప్పటి సబ్సిడీ రూ.9 మాత్రమే నేటికీ అందిస్తోంది. కనీసం రూ.30 అయినా ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మత్స్య సంపద అంతగా లభ్యం కానీ పరిస్థితుల్లో సముద్రంలో సుదూర ప్రాంతం వేటకు వెళ్లాల్సి వస్తోంది. నెలకు నాలుగుసార్లు వేటకు వెళితే మోటరైజ్డ్ బోట్లకు దాదాపు రెండు వేల లీటర్లు డీజిల్ వినియోగం అవుతోంది. ప్రభుత్వం 300 లీటర్లను మాత్రమే సబ్సిడీపై అందిస్తోంది. కనీసం మిగతా 2లో 1,500 లీటర్లయినా సబ్సిడీపై ఇవ్వాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. మెకనైజ్డ్ బోట్లకు ఇస్తోన్న మూడు వేల లీటర్ల డీజిల్ సబ్సిడీని ఐదు వేల లీటర్లకు పెంచాలని కోరుతున్నారు. గతం కంటే చేపల వేట తగ్గుతూ వస్తోందని మత్స్యకారులు చెబుతున్నారు. రూరల్ తీర ప్రాంతాల్లో హెచరీలతోపాటు రొయ్యల చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్లు విపరీతంగా పెరిగాయి. వాటి వ్యర్థాలను సముద్రంలోకి నేరుగా వదిలేస్తున్నారు. దీంతో, మత్స్య సంపదకు తీవ్రంగా నష్టం జరుగుతోందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. దీంతో, మత్స్యకారులకు వేట సరిగా సాగడం లేదు. ఇంధనం, ఐస్‌తో పాటు ఇతర ఖర్చులు రెట్టింపయ్యాయి. చాలా దూరం వేటకు వెళ్లాల్సి వస్తుండడంతో డీజిల్ వినియోగం బాగా పెరిగిపోయింది. ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు, మరోవైపు ప్రతికూల పరిస్థితుల్లో వేట చేయలేక అవస్థలు పడుతున్నామని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్సిడీని పెంచాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# క్షేత్రస్థాయి అధ్యయనంతోనే భూ సమస్యలకు చెక్ !



రోగం ఏమిటో తెలిస్తే...మందు వేయడం సులభం. అందుకే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం మెల్లగా సమస్యలను గుర్తించి..పరిష్కరించే ప్రయత్నాలను మొదలు పెట్టింది. ధరణిలో భూ సమస్యల పరిష్కారం దిశగా ముందడుగు వేసింది. ధరణి పోర్టల్‌లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా... ఐదుగురు సభ్యులతో కమిటీని నియమించింది. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. ధరణి పేరుతో భూముల రిజిస్ట్రేషన్ల లో జరిగిన అవకతవకలను కూడా ప్రభుత్వం వెలికితీయనుంది. అయితే ఇందులో పట్టా బూములు, అసైన్డ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములను కూడా గుర్తించాల్సి ఉంది. అలాగే బక్కరైతుల భూములను బలవంతంగా లక్కొని రిజిస్ట్రేషన్ చేసుకున్న భూములను కూడా కమిటీ గుర్తించాలి. ఇందు కోసం కొత్తగా ఏర్పడ్డ కమిటీ గ్రామాల వారీగా వివరాలు నమోదు చేయాలి. అన్యాయం అయిందన్న వారు దరఖాస్తులు చేసుకునే వెసులబాటు ఉండాలి. ధరణిలో ఎక్కినంత మాత్రాన తమకు ఢోకా లేదన్న భావన లేకుండా చేయాలి. ధరణి స్థానంలో భూమాతను తీసుకొస్తామని కూడా ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో ముందుగా ధరణిలో సమస్యలను గుర్తించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో పేరుకు పోయన భూ సమస్యలకు కారణమైన పోర్టల్‌లో మార్పులు చేర్పులు చేస్తే తప్ప పరిష్కారం సాధ్యంకాదని, రెవెన్యూ అకారులు కూడా ప్రభుత్వానికి ఇప్పటికే సూచించారు. పోర్టల్‌లో సాంకేతికంగా అనేక సమస్యలు ఉన్నాయని నివేదించారు. దీంతో ధరణి పోర్టల్‌లో సమస్యలను తొలగించి సరికొత్తగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం ఓ మంచి అడుగుగా భావించాలి. చిత్తశుద్ధితో సమస్యలను అధ్యయనం చేసి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. క్షేత్రస్థాయిలో సమాచారం సేకరించాలి. ఈ దిశగా ఐదుగురు సభ్యుల కమిటీ పనిచేయగలగాలి. సమాచారం తెప్పించు కుంటే.. అధ్యయనం చేయడం సులువు కాగలదు. కమిటీ ఇచ్చే నివేదిక ప్రకారం... తెలంగాణ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది కనుక సమగ్ర అధ్యయనంతో ముందుకు సాగాలి. ధరణిపై వేసిన కమిటీలో కన్వీనర్‌తోపాటు నలుగురు సభ్యులను నియమించింది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్... నవీన్ మిత్తల్ కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రైతుల సమస్యలపై పట్టున్న కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎం.కోదండరెడ్డి, మాజీ ఐఏఎస్, భూ పరిపాలన ప్రధాన కమిషనర్‌గా పని చేసిన రేమండ్ పీటర్‌ను ఈ కమిటీలో సభ్యులుగా స్థానం కల్పించింది. భూ చట్టాల నిపుణుడు, నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం అనుబంధ ఆచార్యుడు సునీల్, రెవెన్యూ చట్టాలపై అవగాహన ఉన్న రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ బి.మధుసూదన్‌ను కూడా ఈ కమిటీలో నియమించారు. ఈ కమిటీ... ధరణి పోర్టల్లోని సమస్యలను గుర్తించి.. వారికి పరిష్కారాలను కనుగొని ప్రభుత్వానికి నివేదిక అందించాల్సి ఉంది. వీలైనంత త్వరగా ఈ నివేదిక ఇవ్వాలని.. కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. రాష్ట్రంలోని భూ సమస్యలకు పరిష్కారం చూపేలా ఈ కమిటీ పనిచేయనుందని పేర్కొన్న దరిమిలా సమస్యలపై ఫిర్యాదులను కూడా స్వీకరించాలి. ఏ భూములు ఎలా అక్రమాలకు గురయ్యాయో సమాచారం కూడా తెప్పించుకోవాలి. అలాగే గత బిఆర్‌ఎస్ పెద్దలు అక్రమంగా ఆక్రమించుకున్న భూములపైనా విచారణ జరగాలి. చెరువుల శిఖాలను ఆక్రమించుకుని బహుళ అంతస్థులు కట్టుకున్న వారి చిట్టాలను కూడా తీయాలి. ప్రధానంగా హైదరాబాద్ లాంటి నగరంలో చెరువులు మాయం అయ్యాయి. చెరువు శిఖాలను మాయం చేశారు. ఇవన్నీ కూడా బయటపడాలి. అప్పుడే ధరణి సంస్కరణలకు అర్థం ఉంటుంది. ధరణి పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం భూములు దోచుకుందని కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది. అధికారంలోకి వస్తే... ధరణిని బంగాళాఖాతం వేస్తామని పదేపదే ప్రకటించింది. ధరణి పోర్టల్లో భూముల ఖాతాలు ఉన్న వారికే పట్టా పాసు పుస్తకాల జారీ చేస్తున్నారు. ధరణి వెలుపల 18 లక్షల మంది వరకు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ధరణి పోర్టల్‌తో లక్షల్లో పెండింగ్ సమస్యలు ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించింది. వీటన్నింటిపై సమగ్రంగా అధ్యయనం చేసి పోర్టల్‌ను పునర్నిర్మించే బాధ్యతను కమిటీకి అప్పగించింది. కొత్త సమస్యలు తలెత్తకుండా... ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుకోవడంలో ఈ కమిటీ సమగ్రంగా పనిచేయాలి. ఇప్పటికే ధరణి పోర్టల్‌లో 33 మాడ్యూళ్లను అమల్లోకి తీసుకొచ్చినా... భూముల సమస్యలు పరిష్కారం కాలేదు. అందుకే భూమాత పోర్టల్ తీసుకురావడానికి ముందే... ఉన్న సమస్యలకు పరిష్కరించి.. అవి మళ్లీ తలెత్తకుండా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. పట్టా భూములతో పాటు అన్ని రకాల భూముల సమస్యలను పరిష్కరించ గలిగేలా చూడాలి. ఈ ఐదుగురు సభ్యుల కమిటీ జిల్లాల్లో పర్యటించి.. భూ సమస్యలపై అధ్యయనం చేయాలి. కమిటీకి కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని ప్రభుత్వం సూచించింది. భూ సమస్యల మూలాలను కనుగొని... వాటి పరిష్కారాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇకపోతే ప్రధానంగా దేవాదాయ, వక్ఫ్ భూములను కాజేశారు. ఇటీవలి భూసమగ్ర సర్వేలా జిల్లాల వారీగా దేవాదాయ భూమల గుర్తింపు స్వాధీనంపై తెలంగాణ దేవాదాయ శాఖ ప్రకటన చేయలేకపోయింది. ఏ గ్రామంలో ఎంత భూమి ఉందో గుర్తించిన దాఖలాలు లేవు. ఆయా గ్రామాల్లో కోట్ల విలువైన భూములు ఉన్నా వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదో చెప్పడం లేదు. అలాగే అర్చక సంఘాలు, బ్రాహ్మణ సంఘాలు కూడా క్షేత్రస్థాయి వివరాలను ప్రభుత్వానికి నివేదించినా పట్టించుకోలేదు. ఆలయ భూములు అన్యాక్రాంతం అయినా,ఆలయాల్లో ధూపదీప నైవేద్యం కరువైనా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గ్రామస్థాయిలో సర్పంచ్‌లు కూడా దేవాదాయ భూముల గురించి తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. జిల్లా ఎండోమెంట్ అధికారులు కూడా ఇలాంటి వాటి జోలికి వెళ్లడం లేదు. అసిస్టెంట్ కమిషనర్లు ఉత్సవ విగ్రహాల్లో ఆలయ భూముల అన్యాక్రాంతాన్ని పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాయల విలువైన భూములను కాపాడే క్రమంలో తెలంగాణలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వెనక..కబ్జాల మోసం దాగివుంది. పదేళ్ల కెసిఆర్ పాలనలో కనీసం ఒక్క ఎకరా కూడా స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవు. గ్రామాల్లో మాన్యాలను మింగేసిన ఘనుల భరతం పట్టాలి. గుళ్ల పేరుతో ఉన్న ఆస్తులను కొందరు అక్రమార్కులు కబ్జా చేసుకున్నారు. ధరణిలో తమపేరుతో ఎక్కించేసుకున్నారు. ఇలా వేల ఎకరాల వరకు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి విలువ ఇప్పుడు వేలకోట్లల్లో ఉంటుందని అంచనా. కనీసం ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి కౌలు చెల్లించే విధంగా వేలం కూడా నిర్వహించలేని దుస్థితి నెలకొంది. ఇలాంటి భూములను కూడా గుర్తించి స్వాధీనం చేసుకుని కబ్జాచెరకు విముక్తి కలిగించాలి.

## సమాంతర పాలనతో

# వ్యవస్థల భ్రష్టు..!

వ్యవస్థలను భ్రష్టు పట్టించడం ద్వారా ఎన్నికల్లో ఎలా గెలవ వచ్చో పాలక పార్టీలు బాగా వంటబట్టించుకున్నాయి. అందుకు అనుగుణంగా రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. తమకు అనుకూలంగా కొత్త వ్యవస్థలను సృష్టిస్తున్నాయి. గతంలో టిడిపి అధికారంలో ఉండగా జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసింది. వాటి ద్వారానే కార్యక్రమాలను అమలు చేశారు. ఈ కమిటీలను విమర్శించిన వైసిపి అధికారంలోకి రాగానే వాటి స్థానంలో గ్రామ సచివాలయం అంటూ కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసి, సెక్రటీరలను నియమిం చింది. ఈ రెండు పద్ధతులు కూడా పంచాయితీ వ్యవస్థను మింగేశాయి. పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని గ్రామస్థా యిలో తమకు అనుకూలంగా వ్యవహారాలను నడుపుతూ వచ్చారు. దీంతో సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ఉత్సవ విగ్రహాల్లాగా మారారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు వివో, విఆర్‌ఎ వ్యవస్థలను తీసి అవతల పడేశారు. ఎన్టీఆర్ హయాంలో గ్రామీణ వ్యవస్థకు పట్టుకొమ్మగా ఉన్న పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. దానికి ప్రత్యామ్నాయం ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకోవడంతో ఇప్పటికీ రెవెన్యూ వ్యవస్థను కోలుకోకుండా చేశారు. నిజానికి ఇదంతా మంచి చేశామని అనుకుంటున్నారు. దీనివెనక పెద్ద స్వార్థం దాగివుందన్నది నిజం. ఎందుకంటే గ్రామస్థాయిలో కార్యక్రమాలను సిఎం స్థాయిలో అమలు చేయాలన్న స్వార్థ లక్ష్యంతోనే సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చారు. ఇది కాదనలేని నిజం. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు, నిర్వహణపైన, రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలోనూ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యాలు. పాలకుల తీరుతెన్నులను కాగ్ ఉన్నదివున్నట్లుగా వెల్లడించింది. సామాన్యులకు ప్రభుత్వ సేవలను క్షేత్రస్థాయిలో అందించడంలో సచివాలయ వ్యవస్థ పాత్ర పోషిస్తున్నదని చెప్పుకుంటున్నా..రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చేలా ఉంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం పట్టణ స్థానిక సంస్థలకు రాజ్యాంగ హోదాను అందించింది. ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, పౌరులను భాగస్వామ్యం చేయడం, పౌరులకు పాలనను చేరువ చేయడం స్థానిక స్వపరి పాలన ప్రధాన లక్ష్యం. రాష్ట్రంలో ఎక్కడా వార్డు కమిటీలను ఏర్పాటు చేయనే లేదు. ఇక పౌరులను భాగస్వామ్యం చేసే పరిస్థితి అస్సలు లేదు. ఇవి రెండూ చేపట్టకుండా వార్డు స్థాయిలో సచివా లయాల వ్యవస్థ రూపుదిద్దుకోవడం స్థానిక స్వపరిపాల నకు ఉద్దేశించిన రాజ్యాంగ స్ఫూర్తిని నీరుగార్చడమే. వార్డు కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీలు, ఏరియా సభలతో వార్డు సచివాలయాలను అనుసం ధానం చేస్తేనే స్వపరిపాలన సాధ్యమవుతుంది. 74వ రాజ్యాంగ సవరణ చట్టం, ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టా ల్లోని నిబంధనలకు అనుగుణంగా పాలన నడవాల్సి ఉండగా సచివాలయ వ్యవస్థ దెబ్బతీస్తోంది. ప్రజాస్వా మ్యం లో ప్రభుత్వాలు మారినా... ప్రజలకు సేవ చేసే విషయంలో పోటీపడి, ప్రజాధనానికి నష్టం కలగకుండా చేయాల్సిన బృహత్తర కర్తవ్యం పాలకులది. ఆ స్ఫూర్తిని ప్రభుత్వాలు మంటగలిపితే... కలిగే అనర్థాలకు సచివా లయ వ్యవస్థ అద్దం పడుతుంది. అప్పట్లో జన్మభూమి కమిటీలు నిర్వహించిన పాత్రనే ఇప్పుడు సచివాలయ వ్యవస్థ నిర్వహిస్తోంది. భారత రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్‌లో పేర్కొన్న 18 విధులు నిర్వహించేందుకు పట్టణ, స్థానిక సంస్థలకు అధికారం ఇచ్చింది. వాటిలో 13 విధులను పూర్తిగాను, మూడు విధులను పాక్షికం గానూ నగర పాలక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగిం చింది. ఇక పురపాలక,నగర పంచాయతీల విషయానికి వస్తే ఏడు విధులను పూర్తిగాను, ఐదు విధులను పాక్షికం గానూ అప్పగించింది. వార్డు, గ్రామ సచివాలయాల వ్యవస్థను 2019 జులై నుంచి నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో రాష్ట్రప్రభుత్వం అమలు చేయడం ప్రారంభించింది. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు జరపడం లేదు. ఎక్కువ స్థానిక సంస్థలు ఎన్నికైన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకుండా రాష్ట్రప్రభుత్వ కనుసన్నల్లో... ప్రత్యేక అధికారుల పాలనలోనే మగ్గుతున్నాయి. నిజానికి పంచాయితీ వ్యవస్థను ఏర్పాటు చేసిందే... గ్రామాల ఆర్థికవ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం. దానిని నిర్వీర్యం చేసి,సొంతంగా..సమాంతర వ్యవస్థలను సృష్టించి ఓట్లవేట మొదలు పెట్టడం చూస్తున్నాం. వీరికి గ్రామాల అభివృద్ధి లక్ష్యం అయివుంటే ఈ పాటికి కనీసం పాతికశాతం ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేవి. కానీ అలా జరగడం లేదు. అంటే సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలు కొత్త సమస్యలు ఎదుర్కొం టున్నారు. ప్రజల సమాచారం దుర్వినియోగం అవుతోందని, ఎవరికో దీనిని అప్పగిస్తున్నారని ఇటీవల జనసేనాని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. దీనికి సమాధానం చెప్పకుండా విమర్శలకు దిగారు..అంటే తమ లక్ష్యానికి అడ్డుగా వస్తున్నారని వారు భావిస్తున్నారు. తాజాగా ఇప్పుడు కాగ్ ఇదే రకమైన అభిప్రాయం వ్యక్తం చేసింది. దీనికైనా సమాధానం చెప్పుకోవాలి. ఈ క్రమంలో పంచాయితీలకు రావాల్సిన నిధులను కేందప్రభుత్వం మెడలు వంచి నిధులు రాబట్టలేకపోతున్నారు. ఇకపోతే 2019 నుంచి అమరావతికి బడ్జెట్ సహకారం లేకపోవడం, రూ.33,476 కోట్లు రుణంగా సమీకరిర చుకో వాల్సి ఉరడగా, రూ.8,540 కోట్లే సమీకరిం చడం, కాలపరిమితి లేకుండా ఉన్న 55 ప్యాకేజిల ఒప్పందాలపై అనిశ్చితి, వాటిని పూర్తి చేయడానికి అవసరమైన రూ.28,048 కోట్లపై స్పష్టత లేకపోవడం... ఇలా ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని కాగ్ ఎండగట్టింది. భూసమీకరణకు రూ.2,245 కోట్లు సిఆర్‌డిఎ వ్యయం చేయగా, ఆ భూమంతా నిరుపయోగంగా పడి వుంది. ప్రభుత్వ భూములను వదిలేసి ప్రైవేటు భూములనే రాజధానికి సేకరించడం, 70 శాతాన్ని భూసమీకరణ ద్వారా సేకరించాలని అప్పట్లో తీసుకున్న నిర్ణయాన్ని కాగ్ నివేదిక ఆక్షేపించింది. ఇలా వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నా..కాగ్ తప్పు పట్టినా పట్టించుకునే వ్యవస్థ ఉందా అన్నది అనుమానం. కేంద్రం కూడా ఇలాంటి తరహా వ్యవస్థలను చూసీచూడనట్లుగా ఉండడం దారుణం కాక మరోటి కాదు.



## అలాంటి వాడితోనే తాళి కట్టించుకుంటా!

త్రిష ప్రస్తుతం ‘థగ్ లైఫ్’ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఆమె ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో వివాహం గురించి ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. వివాహబంధంపై మీ అభిప్రాయమేంటి? అనే ప్రశ్నకు ఆమె సమాధానమిస్తూ.. ‘జరుగుతున్న పరిణామాలు, చూస్తున్న నిదర్శనాలను బట్టి ప్రస్తుతానికైతే పెళ్లిపై నాకంత సదభిప్రాయం లేదు. నిజం చెప్పాలంటే మూడుముళ్ల బంధంపై నాకు నమ్మకం పోయింది. పెళ్లి చేసుకొని చాలామంది అసంతృప్తితో జీవిస్తున్నారు. కొందరైతే విడాకులు తీసుకుంటున్నారు. అలాంటి పరిస్థితి నాకు రాకూడదని కోరుకుంటున్నా’ అన్నారు త్రిష. ఇంకా చెబుతూ ‘పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనడిగితే నాదగ్గర సమాధానం లేదు. ఎప్పుడు చేసుకుంటారు? అనంటే నాకు తెలియదు. అసలు నాకు పెళ్లి యోగం ఉందో లేదో తెలియదు. పెళ్లి జరిగినా ఓకే.. జరక్కపోయినా ఓకే. నాకైతే బాధ లేదు. మనిషి ఆశాజీవి కాబట్టి ఒక్కటి మాత్రం చెబుతా.. పెళ్లంటూ చేసుకుంటే నచ్చినవాడ్నే చేసుకుంటా. వాడు జీవితాంతం నాకు తోడుంటాడని నమ్మితేనే తాళికట్టించుకుంటా. ఇదిమాత్రం పక్కా’ అని చెప్పుకొచ్చారు త్రిష. ఈ సమాధానంతో పక్కనే ఉన్న కమల్‌హాసన్ సైతం షాకయ్యారు.

## త్రివిక్రమ్‌ను పక్కన పెడుతున్న తెలుగు హీరోలు



కొన్ని రోజుల క్రితం త్రివిక్రమ్ సినిమా అంటే హీరోలకి గ్యారంటీ హిట్ అనే నమ్మకం ఉండేది. విభిన్న కథలతో, చమత్కారమైన సంభాషణలతో ఆయన ఒక ప్రత్యేకమైన మార్క్‌ను ఏర్పరచుకున్నారు. అయితే ఇటీవల “గుంటూరు కారం” లాంటి భారీ అంచనాల సినిమా ఆశించిన విజయం సాధించకపోవడంతో, స్టార్ హీరోలు త్రివిక్రమ్ సినిమాల పట్ల కొంచెం వెనుకంజ వేస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోలు కూడా ప్రాధాన్యతను అట్లీ లాంటి డైరెక్టర్లకు ఇస్తున్నారని వార్తలు రావడం, ఈ పరిణామానికి ఉదాహరణ. ఓ జమానాలో హీరోలు ఆయన డేట్స్ కోసం వెయిట్ చేస్తే, ఇప్పుడు మాత్రం ఆ ఉత్సాహం కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. తన ప్రత్యేకమైన డైరెక్షన్ స్టైల్‌కు మళ్లీ క్రేజ్ తీసుకురావాలంటే త్రివిక్రమ్ ఓ బ్లాక్‌బస్టర్ హిట్ అవసరం. ఆయన టాలెంట్‌పై ఎలాంటి సందేహం లేదు, కానీ ట్రెండ్‌కి తగినట్టు మారడం ఇప్పుడు అత్యవసరం.ఇక రాబోయే సినిమాలే ఆయన పునరాగమనానికి నాంది అవుతాయో లేదో వేచి చూడాలి!

## “నా పెళ్లి కాదు, దాని గురించి మాట్లాడండి”: రేణూ దేశాయ్

నటి రేణూ దేశాయ్ తన తాజా పాడ్‌కాస్ట్‌లో వ్యక్తిగత జీవితాన్ని పంచుకున్న సమయంలో, ముఖ్యంగా రెండో పెళ్లిపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేస్తూ – “ఒక 44 ఏళ్ల మహిళ పెళ్లి చేసుకుంటుందా లేదా అన్నదే ఎందుకు సమాజానికి ముఖ్యమైన విషయంగా మారుతుంది? నేను మహిళల హక్కులు, వాతావరణ పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక సమాజపరమైన అంశాలపై మాట్లాడాను. కానీ, వాటన్నిటినీ పక్కనపెట్టి నా వ్యక్తిగత జీవితంపైనే దృష్టి సారించడం బాధాకరం,” అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



## సమంతా.. మళ్ళీ డీప్ లవ్..

### త్వరలో పెళ్లి బాజాలు

టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ తన నటనతో అందరినీ ఆకట్టుకున్న సమంతా రూత్ ప్రభు ప్రేమ వ్యవహారంలో మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి ఆమెకు జోడీగా ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరు పేరు వినిపిస్తోంది. ఇద్దరూ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నారనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సమంత, రాజ్ కలిసి పికిల్ బాల్ టోర్నమెంట్‌లో కనిపించడమే కాకుండా, పలువురు సెలబ్రిటీల బర్త్ డే పార్టీలు, మ్యారేజ్ ఈవెంట్లలో కూడా కలిసి దర్శనమిచ్చారు. సమంత సినీ రంగ ప్రవేశానికి 15 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా జరిగిన అవార్డ్ ఫంక్షన్‌లో రాజ్ కూడా పాల్గొనడం గమనార్హం. వీటన్నింటి నుంచి ఈ జంట మధ్య బంధం కేవలం స్నేహానికే పరిమితం కాదని అభిమానులు అంచనా వేస్తున్నారు. తాజాగా ఈ జంట త్వరలో పెళ్లిపీటలెక్కబోతున్నారని గాసిప్ మేధావులు ప్రచారం చేస్తున్నారు. సమంత, రాజ్ నిడిమోరుతో డేటింగ్‌లో ఉన్నదీ, త్వరలోనే అతడితో వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నదీ వార్తల సారాంశం. అయితే ఇప్పటివరకు సమంతా, రాజ్ ఈ విషయంపై స్పందించలేదు. ఇదిలా ఉండగా, రాజ్ నిడిమోరు ‘ది ఫ్యామిలీ మ్యాన్’, ‘ఫర్జీ’, ‘గన్స్ %డ% గులాబ్స్’ వంటి హిట్ సిరీస్‌లను తెరకెక్కించిన దక్షిణాది దర్శకుడు. సమంతతో ఆయనకు పరిచయం ‘ఫ్యామిలీ మ్యాన్ 2’ సెట్‌లో మొదలై స్నేహంగా, ఆ తర్వాత ప్రేమగా మారినట్లు చర్చలు సాగుతున్నాయి.



Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656